షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 279 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 24 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 279 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 24 August 2024 PAGES : 8 PRICE : 5/-



# జగన్‌ను భూస్థాపితం చేయాలి

- వైఎస్ జగన్‌పై సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు
- "పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీయే
- సింపుల్ గవర్నెన్స్ సింపుల్ గవర్నమెంట్ మాది
- గ్రామ అవసరాల కోసమే పనులు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల అవసరాలు కోసం కాదు



**అంబేద్కర్ కోనసీమ**

వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరదాల పాలన చేశారంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్ సభలు, పర్యటనలు చేయాలంటే పాఠశాలలు మూసివేశారని, చెట్లు నరికి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రావాలంటే పరదాలు కట్టాలని, ప్రతిపక్షాలను హౌస్ అరెస్టులు చేయాల్సిందే అంటూ ధ్వజమెత్తారు. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో నిర్వహించిన 'గ్రామసభ'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీలో వచ్చే ఐదేళ్లపాలనలో చేసే పనులు, వివిధ పథకాల అమలు గురించి ముఖ్యమంత్రి వివరించారు. జగన్‌ను భూస్థాపితం చేయాలి.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎన్డీయే. సింపుల్ గవర్నెన్స్ సింపుల్ గవర్నమెంట్ మాది. గ్రామ అవసరాల కోసమే పనులు చేయాలి తప్ప కాంట్రాక్టర్ల అవసరాలు కోసం కాదు. ఉపాధి హామీ పథకం ద్వారా 100 పని దినాలు కల్పించేందుకు - మిగతా3లో

## ఏపీలో మరో 6 పథకాల పేర్లు మార్పు

- గత ప్రభుత్వ హయాంలోని పేర్లను మారుస్తున్న కూటమి ప్రభుత్వం
- తాజాగా పాఠశాల విద్యాశాఖకు చెందిన 6 పథకాల పేర్లు మార్పు
- తల్లికి వందనంగా అమ్మఒడి పేరు మార్పు

## జస్ట్ పులివెందుల ఎమ్మెల్యే

- జగన్‌పై హోంమంత్రి అనిత వ్యాఖ్యలు
- ఫార్మా కంపెనీల బాధితులను పరామర్శించిన జగన్
- పరిహారం చెల్లించకపోతే ధర్నా చేస్తానని హెచ్చరిక
- ఘాటుగా స్పందించిన అనిత
- జగన్ మాటలను భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని వ్యాఖ్యలు
- కళ్లుండీ చూడలేరు, చెవులుండీ వినలేరు అంటూ వ్యంగ్యం

**అమరావతి**

అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులను వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇవాళ పరామర్శించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జగన్ రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర హోంమంత్రి అనిత - మిగతా3లో



# అచ్యుతాపురం ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

- "అచ్యుతాపురం ఘటన బాధాకరం
- ఈ ఘటనలో ప్రభుత్వ తీరు సరికాదు
- ఘటన జరిగింది రాత్రి కాదు పట్టపగలు
- ఘటనా స్థలానికి ఆంబులెన్సులు కూడా రాని పరిస్థితి
- బాధితుల్ని కంపెనీ బస్సుల్లో తీసుకొచ్చారు.
- గతంలో ఏ ప్రభుత్వం మా ప్రభుత్వంలా స్పందించలేదు
- కానీ, ఇప్పుడు ఈ ప్రభుత్వం స్పందించిన తీరు బాధగా అనిపిస్తోంది.
- ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



**అనకాపల్లి**

అచ్యుతాపురం ఘటనలో చంద్రబాబు ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరమని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం అనకాపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "అచ్యుతాపురం ఘటన బాధాకరం. ఈ ఘటనలో ప్రభుత్వ తీరు సరికాదు. ఘటన జరిగింది రాత్రి కాదు పట్టపగలు. - మిగతా3లో



## పిన్నెల్లి రిలీజ్‌కు బ్రేక్..!

- నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి శుక్రవారం రాత్రే విడుదల కావాల్సి ఉంది.
- కోర్టు నుంచి ఆర్డర్ కాపీలు స్టేషన్‌కు చేరకపోవడమే కారణం
- నేడు ఉదయం లేదా మధ్యాహ్నం పిన్నెల్లి బెయిల్‌పై విడుదల అయ్యే అవకాశం

# జగన్‌వి తప్పుడు ప్రచారాలు

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శలు
- కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారు
- ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది



**అమరావతి**

అబద్ధాలే జన్మనక్షత్రం, తప్పుడు ప్రచారాలు లక్ష్యంగా మాజీ సీఎం జగన్ వ్యవహరిస్తున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శలు చేశారు. ఆయన అబద్ధాలు నమ్మమని ముఖం మీద కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదని ఆరోపణలు చేశారు. విశాఖ అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం నిలబడిందన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు - మిగతా3లో

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం



- ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై గూండా యాక్ట్
- పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలి
- స్వయంశక్తి పాలన.. 'స్వర్ణ పంచాయతీ'
- 13,326 గ్రామ సభల్లో రూ.4500 కోట్ల పనులకు ఆమోదం
- మైసూరువారిపల్లె గ్రామసభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మేసూరువారిపల్లె**

'మన గ్రామంలో ఏం చేసుకోవాలి.. ఏ పనులు పూర్తి కావాలి.. ఎలా పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకోవాలి? అనే ఆలోచన ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి ఉండాలి. గ్రామ సభల్లో గ్రామానికి అవసరం అయ్యే పనుల మీద గ్రామస్తులంతా సమగ్రంగా చర్చించాలి. అంతా ఒక్కటిగా తీర్మానాలు చేసుకొని గ్రామ అభివృద్ధిని, ప్రగతికి ముందుకు నడిపించే చైతన్యం ఉన్నప్పుడే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తాయ'ని ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. స్వర్ణ పంచాయతీలుగా మారి సంపన్న ఆర్థిక, అభివృద్ధి ప్రగతి సాధించేలా పటిష్టమైన ప్రణాళికను గ్రామస్తులే రూపొందించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీ మొదటి పౌరుడు అయిన సర్పంచులకు విశిష్టమైన శక్తి, అధికారాలు ఉన్నాయని, దానిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే ప్రతి గ్రామం రాలేగావ్ సిద్ధిగా మారుతుందని అభిలషించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 - మిగతా3లో

# అచ్యుతాపురం ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి



-మొదటిపేజీ తరువాయి

అయినా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. హోం మంత్రి పర్యవేక్షణకు వెళుతున్నాను అన్న మాటే లేదు. కార్మిక శాఖ మంత్రి కూడా తన దగ్గర ప్రమాదం వివరాలు లేవన్నారు. ఎంత మంది చనిపోయారో తెలియదన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకూడదన్న తాపత్రయం కనిపించింది. కలెక్టర్ కమిషనర్ ఎప్పుడు వెళ్లారనేది చాలా బాధ కలిగించే విషయం. ఘటనా స్థలానికి అంబులెన్సులు కూడా రాని పరిస్థితి. బాధితుల్ని కంపెనీ బస్సుల్లో తీసుకొచ్చారు.

.. ఇలాంటి ఘటనే మా హయాంలో జరిగింది. అదీ కోవిడ్ సమయంలో. ఎల్జీ పాలీమర్స్ ఘటనలో 24 గంటల్లోపే పరిహారం ఇప్పించాం. కోటి రూపాయల పరిహారం ఇచ్చిన తొలి ప్రభుత్వం మాదే. అప్పుడు ప్రమాదం జరిగిన వెంటనే పాలక, ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. తెల్లవారుజామున ప్రమాదం జరిగిన కాసేపటికే కలెక్టర్ ఘటనా స్థలానికి వెళ్లారు. నేనే ఉదయం 11 గంటలకు ప్రమాద స్థలానికి వెళ్లాను. గంటల్లోనే రూ.30 కోట్లు పరిహారం సొమ్ము పంపించాం. గతంలో ఏ ప్రభుత్వం మా ప్రభుత్వంలా స్పందించలేదు. కానీ, ఇప్పుడు ఈ ప్రభుత్వం స్పందించిన తీరు బాధగా అనిపిస్తోంది. ఈ ఫ్యాక్టరీలో ప్రమాదంలో ఎలా జరిగిందో లోతైన దర్యాప్తు చేయాలి.

.. పరిహారం అనేది సానుభూతితో ఇవ్వాలి. ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వాలి. ఇప్పటివరకు ఒక రూపాయి ముట్టలేదు. ఇవ్వాల్సిన పరిహారం వెంటనే ఇవ్వాలి. పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోండి. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. బాధితులకు పరిహారం ఇవ్వకపోతే నేను వచ్చి స్వయంగా ధర్నా చేస్తాను. బాధితులకు అండగా ఉంటాను.

.. చంద్రబాబు ప్రెస్ మీట్ చూసి ఆశ్చర్యపోయాను. ఇష్యూను డైవర్ట్ చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారు. ప్రభుత్వం అనేది బాధ్యతతో వ్యవహరించాలి. పరిశ్రమలపై పర్యవేక్షణ చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు. కంపెనీలు సమర్పించే నివేదికలపై థర్డ్‌పార్టీ కంపెనీలు అడిట్‌లు, సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. కానీ, గత ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను మానిటర్ చేయడం మానేశారు. సూపర్ సిక్స్ అమల మీద వీరి దృష్టి లేదు. వీళ్ల ధ్యాస అంతా రెడ్ బుక్ అమలుపైనే. రెడ్ బుక్ మీద పెట్టిన శ్రద్ధ.. ఇలాంటి వాటి మీద పెట్టి ఉంటే ఇలాంటి ప్రమాదాలు జరిగి ఉండేవికావు. కార్మికులు చనిపోయేవారు కాదు. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికే ఈ ప్రభుత్వం దృష్టి పెడుతోంది. .. ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. ఇంటి వద్దకు వచ్చే పెన్షన్, ఉచిత రేషన్ ఆగిపోయింది. ఆరోగ్యశ్రీ బిల్లులు ఇవ్వడం లేదు. పిల్లలకు సంబంధించి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదు. రైతులకు పెట్టుబడి కింద ఒక్క రూపాయి సాయం ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీని నిర్లక్ష్యం చేశారు. స్కూల్స్, ఆస్ప్రతులు, పరిశ్రమలు.. అన్ని వ్యవస్థలను ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారు. కొట్టడం, చంపడం ఆస్తుల ధ్వంసం చేయడమే ఈ ప్రభుత్వ పాలనలో కనిపిస్తుంది" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

గ్రామపంచాయతీల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరువారి పల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గ్రామ సభను మైసూరవారి పల్లె గ్రామ సర్పంచి శ్రీమతి కారుమంచి సంయుక్త ప్రారంభించి పంచాయతీ నిధులను, చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అనంతరం పంచాయతీలో రూ.38.46 లక్షలతో చేయాల్సిన 43 రకాల పనులు గురించి తీర్మానాలను చేశారు. గ్రామస్తులు ప్రత్యేకంగా మాట్లాడారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఎవరు పోటీలో నిలబడలేని, ప్రతికూల పరిస్థితులను ఎదిరించి ఓ ఆర్మీ జవాన్ భార్యగా శ్రీమతి కారుమంచి సంయుక్త గారు పోటీలో నిలవడమే కాకుండా గెలవడం ఆమె తెగువకు నిదర్శనం. ఆమె ధైర్యం నన్ను కదిలించింది. అందుకే గ్రామ సభను ఇక్కడ నిర్వహించాలని భావించాం. ఇంట్లో ఆడపిల్ల చదివితే ఆ ఇంటికి వెలుగు అంటారు. అదే ఆడ పిల్ల చదివితే దేశానికి కూడా వెలుగు. పంచాయతీల నుంచే భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన శ్రీమతి ద్రౌపది ముర్ము గారి ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం.

గ్రామ పంచాయతీల నుంచి బలమైన నాయకులు దేశానికి తయారవుతారు. అందుకే గ్రామాల నుంచి దేశభక్తి ఉప్పొంగాలనే ఉద్దేశంతో జాతీయ పండుగలను వైభవంగా జరిపేందుకు మేజర్, మైనర్ పంచాయతీలకు నిధులను భారీగా పెంచాం.

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి ప్రాధాన్యం**

ప్రస్తుత గ్రామ పంచాయతీ సర్పంచులుగా వైసీపీకి చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారు. మొత్తం రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో 70 శాతం పైబడి వైసీపీకి చెందిన వారే ఉన్నారు. మేం రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని బలంగా సంకల్పించాం. గ్రామాల అభివృద్ధి బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి, దేశాభివృద్ధి బాగుంటుందని నేను నమ్ముతాను. దానికి అనుగుణంగానే గ్రామాలను బలోపేతం చేసేందుకు ముఖ్యంగా ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు ప్రయాణం మొదలుపెట్టాం. ఇటీవల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు భారీగా నిధులను పెంచి సర్పంచులు సగర్వంగా పండుగను జరుపుకొనేలా చేశాం. దీనిలో ఎక్కువ మంది వైసీపీ సర్పంచులే ఉన్నా మేం రాజకీయాలను పట్టించుకోలేదు. అన్ని పంచాయతీలకు నిధులు అందేలా చూసాం. ప్రస్తుతం కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 991 కోట్లు వచ్చాయి. ఎలాంటి కోతలు, మళ్లింపులు లేకుండా పంచాయతీల అకౌంట్లో నిధులను జమ చేశాం. స్వర్ణ పంచాయతీలు చేయడానికి ఆర్థికంగా వాటికి బలాన్ని అందించే కార్యక్రమాన్ని, పంచాయతీల్లోని వనరులను ఉపయోగించుకుని ముందుకు వెళ్లే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదుగానీ బలమైన సంకల్ప బలం, చిత్తశుద్ధితో కూడిన పాలన ఉంది. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలనే ఆలోచనతో, గ్రామాలకు మళ్లీ పునర్ వైభవం రావాలని బలమైన ఆశయంతో పని చేస్తున్నాం. గత ప్రభుత్వంలో పెట్టిన ఖర్చులకు లెక్కే తెలీదు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.41 వేల కోట్ల పనులు చేశారు. అయితే వీటికి లెక్కాపత్రం లేదు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే కేవలం రూ.15 వేల కోట్ల పనులు మాత్రమే కనిపిస్తున్నాయి. మిగిలిన నిధులు ఏమయ్యాయో, ఎలా ఖర్చు చేశారో కూడా తెలీదు. దీనికి కారణం ఒక్కటే. గ్రామసభలను నిర్వహించకుండానే ఇష్టానుసారం పనులు చేయడం వల్ల గ్రామాల్లో జరిగిన పనులే చాలా చోట్ల సర్పంచులకు కూడా తెలీని పరిస్థితి ఉంది. రోడ్లు, మౌలిక వసతులు తప్ప ఇతర పనుల జాడ లభించడం లేదు. గ్రామసభలు నిర్వహించి గ్రామాల్లో చేసుకోవాల్సిన పనులు, వాటి ప్రాధాన్యం గురించి చర్చించి తీర్మానాలు చేసినప్పుడే నిధుల వినియోగం మీద స్పష్టత వస్తుంది.

**ప్రతీ పని వివరాలు ప్రజలకి తెలిపేలా బోర్డులు**

చేసిన పనికి సంబంధించి కాంట్రాక్టరు పేరుతో సహా ఆ పని వివరాలను సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. దీనివల్ల ప్రతి ఒక్కరికీ ఆయా పనుల నాణ్యత, నిధుల ఖర్చు వివరాలు తెలుస్తాయి. రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని ఉద్యాన పంటల రాజధానిగా చేయాలి. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంటుంది. ఈ ప్రాంతంలో మామిడి, అరటి, బొప్పాయి పంటలకు ఎంత ప్రత్యేకత ఉందో చాలా పల్లెలు విలక్షణమైన ప్రత్యేకతలను సంతరించుకుంటాయి. వేటపాలెం గ్రామం జీడి పప్పుకు ప్రసిద్ధి. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ ఉంది. లేపాక్షి, చిలకలపూడి కళాకృతులకు మంచి డిమాండు ఉంది. ఇలా గ్రామాలకు ఉన్న ప్రత్యేకతలను ఆదాయ వనరులుగా మారిస్తే కచ్చితంగా ఆయా గ్రామాల స్వరూపం మారుతుంది. తద్వారా రాష్ట్రం కూడా ఆర్థికంగా పరిఢవిల్లుతుంది. గ్రామాలు కళకళలాడితే రాష్ట్రం... రాష్ట్రం కళకళలాడితే దేశం బాగుంటాయి. మైసూరువారి పల్లె గ్రామానికి కేవలం 8 సెంట్ల భూమి మాత్రమే ఉందని తెలిసి ఆశ్చర్యపోయాను. కనీసం భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా భూమి లేకుండా గ్రామానికి అవసరం అయ్యే పనులు ఎలా చేసుకుంటాం..? కచ్చితంగా ప్రతి గ్రామంలో అవసరం అయ్యే భూములను పంచాయతీకి ఉండేలా చూస్తాం. దాతలు ముందుకు వచ్చి ఆయా పంచాయతీలకు స్థలాలు కేటాయిస్తే, వారికి ప్రభుత్వం, పంచాయతీ తరఫున తగిన గౌరవం ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో భూ సమస్యలు, భూ రికార్డుల మార్పిడి, దౌర్జన్యాలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన భూ తప్పిదాలు మరెప్పుడూ జరిగి ఉండవు. వీటిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పుడు గ్రామసభలు ఎలా నిర్వహిస్తున్నామో... త్వరలో రెవెన్యూ సభలు నిర్వహించి భూ సమస్యలను క్రమపద్ధతిలో పరిష్కరించేలా చూస్తాం. అవసరం అయితే ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు కూడా ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై ప్రత్యేకమైన గూండా యాక్ట్ తీసుకొచ్చేలా సీఎం దృష్టికి, క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్తాను. ప్రతి గ్రామంలోనూ అసలు గ్రామ పంచాయతీకి, ప్రభుత్వానికి సంబంధించిన భూములు ఏమయ్యాయో చర్చిస్తే, అసలు వాస్తవాలు బయటకు వస్తాయి. దీనిపై అందరిలో చైతన్యం రావాలి. ప్రతి అభివృద్ధి పనికి దాతలను సహాయం చేయాలని కోరడం కాదు... అసలు పంచాయతీకి తగిన భూములుంటేనే భవిష్యత్తు అభివృద్ధి సాధ్యం. అన్ని గ్రామాల్లో పండుగలా... దేశంలోనూ ఎన్నడూ లేనట్లుగా నిర్వహించిన గ్రామ సభల్లో రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో కోటి మంది పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పండుగలా దీన్ని నిర్వహించాం. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు అంతే వేగంగా అమలు అయ్యేలా చూస్తాం. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు ప్రజాప్రతినిధులంతా సభల్లో పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని సచివాలయాలకు మహిళలు నిర్భయంగా వెళ్లేలా, మహిళా ఫ్రెండ్లీ వ్యవస్థను తీసుకొస్తాం. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.991 కోట్లను పంచాయతీల ఖాతాల్లో వేసిన తర్వాతే, ఏం పనులు చేయాలనే దానిపై సభలు నిర్వహిస్తున్నాం. ఆ డబ్బుతోనూ గ్రామాలకు అవసరం అయిన పనులు చేసుకునే వీలుంటుంది. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని రక్షించిన యువతరం, మహిళలకు గొప్ప శక్తి ఉంది. గ్రామ సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆరణి శ్రీనివాసులు, సర్పంచి కారుమంచి సంయుక్త, పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ నైదియా దేవి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి పిన్నెల్లి రిలీజ్‌కు బ్రేక్..!

**అమరావతి/నెల్లూరు:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి శుక్రవారం రాత్రే విడుదల కావాల్సి ఉంది. అయితే.. పిన్నెల్లి రిలీజ్‌కు బ్రేక్ పడింది. కోర్టు నుంచి ఆర్డర్ కాపీలు స్టేషన్‌కు చేరడం, ఇవాళ సమయం మించిపోవడంతో నిబంధనల మేరకు మాజీ ఎమ్మెల్యేను జైలు అధికారులు రిలీజ్ చేయలేదు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు శనివారం ఉదయం లేదా మధ్యాహ్నం పిన్నెల్లి బెయిల్‌పై విడుదల అయ్యే అవకాశం ఉందని తెలియవచ్చింది. వాస్తవానికి ఇవాళ మధ్యాహ్నం హైకోర్టు (%ూా ఎఅస్త్రష్ట జశీబతీ%) కండిషన్ బెయిల్ మంజూరు చేయడంతో రాత్రికే జైలు నుంచి పిన్నెల్లి రిలీజ్ అవుతారని అభిమానులు, అనుచరులు, కార్యకర్తలు భావించారు. ఈ క్రమంలోనే మాచర్ల నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, అనుచరులు తరలివచ్చారు కూడా. ఇక పోలీసులు సైతం సెంట్రల్ జైలు వద్ద భారీగా మోహరించారు. ఇక రిలీజ్ చేయడమే ఆలస్యం అనుకుంటూ ఉండగా.. సమయం లేకపోవడంతో బ్రేక్ పడింది. దీంతో పిన్నెల్లి అభిమానులు కొందరు నిరాశతో వెనుదిరగగా.. మరికొందరు నెల్లూరులోనే ఉండిపోయారు.

**ర్యాలీలు లేవ్..!**

ఇదిలా ఉంటే.. భారీ ర్యాలీలు, మీడియాతో మాట్లాడటం ఇవన్నీ చేయకూడదని ఇప్పటికే క్లియర్ కట్‌గా పిన్నెల్లికి జైలు అధికారులు చెప్పినట్లుగా తెలుస్తోంది. అందుకే రిలీజ్ సమయంలో సెంట్రల్ జైలు దగ్గర పోలీసులు భారీగానే బందోబస్తుగా ఉన్నారు. అంతేకాదు.. గుంటూరులో కానీ, మాచర్లలో కూడా బైక్ ర్యాలీలు అంటూ హడావుడి లేకుండా ఉండాలని కూడా స్పష్టంగా పిన్నెల్లికి పోలీసులు సూచించినట్లుగా తెలియవచ్చింది. అసలే కండిషన్ బెయిల్ కావడంతో ఇందుకు తగ్గట్టుగానే రామకృష్ణారెడ్డి వ్యవహరించాల్సి ఉంది. లేని పక్షంలో మళ్లీ సీన్ రివర్స్ అయ్యే ఛాన్స్ ఉందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇక జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత పిన్నెల్లి ఏం చేయబోతున్నారు..? వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవబోతున్నారా..? లేదా..? అనేది తెలియట్లేదు. రామకృష్ణారెడ్డి జైలులో ఉన్నప్పుడు జగన్ ములాఖత్ అయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. నెల్లూరు సెంట్రల్ నుంచి నేరుగా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లి జగన్ రెడ్డిని కలుస్తారా లేకుంటే ఇంటికెళ్లొచ్చిన తర్వాత ప్రత్యేకంగా వెళ్లి కలుస్తారా..? అని అనుచరులు గుసగుసలాడుకుంటున్నారు.

**కండిషన్స్ అప్లై..!**

ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయ్ గేటులో ఈవీఎం ధ్వంసం, పోలీసులపై దాడి కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. రెండు నెలలుగా నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న పిన్నెల్లికి ఆగస్టు-23న ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే పలుమార్లు బెయిల్ పిటిషన్లు దరఖాస్తు చేసిన పిన్నెల్లికి ప్రతిసారీ హైకోర్టు షాకివ్వగా.. శుక్రవారం మధ్యాహ్నం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం జరిగింది. 50 వేల రూపాయలతో రెండు పూచికత్తులు సమర్పించాలని పిన్నెల్లిని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. పూచీకత్తులతో పాటు.. పాస్ పోర్టును సరెండర్ చేయాలని పిన్నెల్లిని హైకోర్టు ఆదేశించింది. ప్రతి వారం మేజిస్ట్రేట్, ఎస్‌హెచ్‌వో ముందు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి అనుమతులు లేకుండా దేశం విడిచి వెళ్లొద్దని కూడా క్లియర్ కట్‌గా హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మరోవైపు.. పిన్నెల్లి సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఇంకా పరారీలోనే ఉన్నారు.

## జగన్‌వి తప్పుడు ప్రచారాలు

-మొదటిపేజీ తరువాయి




తీసుకుంటుంటే ధర్నా చేస్తానని జగన్‌రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. ఈ సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం, అంబులెన్స్‌లు వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడతారు? అని అచ్చెన్నాయుడు నిలదీశారు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని గుర్తుచేశారు. ఈ దుర్ఘటన జరిగిన తర్వాత 15 రోజుల వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి రూ.లక్షతో పరిహారం సరిపెట్టిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని నిరసన తెలియజేసిన 30 మందిపై గోపాలపట్నం స్టేషన్‌లో కేసు పెట్టింది జగన్‌రెడ్డి కాదా? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

వైసీపీ హయాంలో పరిహారాల కోసం రోడ్డెక్కని బాధితులెవరైనా ఉన్నారా? అని నిలదీశారు. ద్విచక్ర వాహనాలపై రోగులను ఆస్పత్రులకు తీసుకెళ్లిన సంఘటనలు వైసీపీ హయాంలో కోకొల్లలు చోటు చేసుకున్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## జగన్‌ను భూస్థాపితం చేయాలి..

-మొదటిపేజీ తరువాయి



రూ.4,500 కోట్లు మంజూరు చేశాం. 87 పనులు ద్వారా రూ.54లక్షల కుటుంబాలకు మేలు జరుగుతుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రౌడీయిజం చేశారు. 57శాతం ఓట్లు వేసి 93శాతం గెలిపించారు. జగన్ లాంటి భూతాన్ని భూస్థాపితం చేయాలి. జగన్‌కు రంగుల పిచ్చి ఉంది. గత టీడీపీ ప్రభుత్వం వేసిన దీపాల్లో 43శాతం వెలగకుండా చేశారు.

**ఐదేళ్లల్లో గ్రామాలకు మహర్దశ..**

ఏపీలో రానున్న ఐదేళ్ల పాలనలో గ్రామాలకు రూ.2,100కోట్లు అందిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 17,500కిలోమీటర్లు మేర గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేస్తాం. 10 వేల కిలోమీటర్ల సిమెంట్ డ్రైనేజీలు నిర్మిస్తాం. 2,500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు వేస్తాం. పశువుల కోసం షెడ్లు నిర్మిస్తాం. చెత్త నుంచి సంపద సృష్టిస్తాం. కూలీల రేట్లు పెంచుతాం. గ్రామీణ ప్రాంతంలో ప్రతీ కుటుంబానికి మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు భూమి ఇస్తాం. ప్రతి కుటుంబానికీ ఇళ్లు కట్టించి ఇస్తాం. త్వరలోనే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. ఐదేళ్ల పాలనలో రోడ్ల మరమ్మతులు జగన్ గాలికొదిలేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సైతం ఆయన దుర్వినియోగం చేశారు.

**ఉచిత ఇసుక మీ ఇంటికే..**

ఆంధ్రప్రదేశ్‌లో రూ.10లక్షల కోట్ల అప్పులతో పాలన ప్రారంభించాం. కేంద్రంలో మనం కీలకంగా ఉన్నాం. రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నా. మాజీ సీఎం జగన్‌కు ప్రతిపక్ష హోదా కావాలని గోల చేస్తున్నారు. వాలంటీర్లు లేకుండా తొలిరోజే 99శాతం పింఛన్లు ఇచ్చి రికార్డు సృష్టించాం. 203 అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజనం పెడతాం. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం తెచ్చాం. సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఇసుక మీ ఇంటికే వచ్చేలా చేస్తున్నాం. ప్రస్తుతం ఏపీలో వర్షాలు కురవడం మనకు శుభసూచిక. పోలవరం కొత్త డయాఫ్రామ్ వాల్ రూ.980కోట్లతో నిర్మిస్తాం" అని తెలిపారు.

## ఏపీలో మరో 6 పథకాల పేర్లు మార్పు

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ప్రభుత్వ పథకాల పేర్లను మారుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలోని పథకాల పేర్లను తొలగించి కొత్త పేర్లను పెడుతోంది. తాజాగా మరో ఆరు పథకాల పేర్లను మార్చింది. ఈ పథకాలన్నీ పాఠశాల విద్యాశాఖ అమలు చేస్తున్న పథకాలే. ఆరు పథకాల పేర్లను మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**పేర్లు మారిన పథకాలు ఇవే:**

పాఠశాలల్లో నాడు – నేడు కార్యక్రమం 'మన బడి – మన భవిష్యత్' గా మార్పు
అమ్మఒడి పథకం పేరు 'తల్లికి వందనం'గా మార్పు
గోరుముద్ద పథకం పేరు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు
జగనన్న ఆణిముత్యాలు పథకానికి 'అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం'గా నామకరణం
స్వేచ్ఛ పథకానికి 'బాలికా రక్ష'గా పేరు మార్పు
విద్యాకానుక పథకానికి 'సర్వేపల్లి రాధాకృష్ణన్ మిత్ర'గా పేరు మార్పు

## జస్ట్ పులివెందుల ఎమ్మెల్యే:

-మొదటిపేజీ తరువాయి



తప్పుబట్టారు. జగన్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఫార్మా ఘటన పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గతంలో ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగితే తాను వెంటనే కోటి పరిహారం అందేలా చేశానని జగన్ చెప్పారు. ఇప్పుడు అచ్యుతాపురం బాధితులకు పరిహారం ఇవ్వకపోతే తాను వచ్చి ధర్నా చేస్తానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు హోంమంత్రి అనిత బదులిచ్చారు. బాధితులకు సాయం అందిందో, లేదో జగన్ నిర్ధారించుకున్న తర్వాత మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. గతంలో ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగితే, జగన్ వచ్చాడని... కానీ ఎయిర్ పోర్టుకు వచ్చి, కంపెనీ యజమానులను అక్కడికే పిలిపించుకుని పరిహారం అక్కడ పెట్టేసి వెళ్లిపోయారని అనిత ఆరోపించారు. గత ఐదేళ్ల కాలంలో 120 మంది చనిపోయారని, వారు చనిపోయినప్పుడు జగన్ వచ్చి కూర్చోలేదే అని వ్యాఖ్యానించారు. ఘటన జరిగి 24 గంటలు గడవకముందే చంద్రబాబు క్షతగాత్రులను పరామర్శించారని వెల్లడించారు. ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, అధికారులతో సమీక్షించి, ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఎక్కువగా దెబ్బలు తగిలిన వారికి రూ.50 లక్షలు, ఓ మోస్తరు గాయాలైనవారికి రూ.25 లక్షలు ప్రకటించారని వెల్లడించారు. ఈ డబ్బును 24 గంటల్లోపు ఇవ్వాలని ఆదేశించిన తర్వాతే చంద్రబాబు ఇక్కడ్నించి వెళ్లారని అనిత వివరించారు. తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ కు అలవాటేనని, నాడు ఎల్జీ పాలిమర్స్ ఘటన జరిగినప్పుడు జగన్ ప్రభుత్వం ఏం చేసిందో అందరికీ తెలుసని అనిత అన్నారు. ఏదో వచ్చాం, బురద చల్లాం అనే రీతిలో జగన్ పర్యటన ఉందని విమర్శించారు. అక్కడ జరిగిన ఘటనకు, ఇతను మాట్లాడిన మాటలకు ఎక్కడా పొంతన కుదరడంలేదన్నారు. అందుకే జగన్ మాటలను భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని... "హీ ఈజ్ జస్ట్ పులివెందుల ఎమ్మెల్యే" అంటూ అనిత తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. కళ్లుండీ కొంతమంది చూడలేరు, చెవులుండీ కొందరు వినలేరు... ఈ రెండింటికీ సంబంధించిన బాపతే పులివెందుల ఎమ్మెల్యే అంటూ ఎద్దేవా చేశారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



# యువతకు ఆదర్శం...

## మన కందుల విగ్నేష్‌రెడ్డి

### తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు
### ప్రజా సమస్యలను పరిష్కరించడంలో దిట్ట
### కార్యకర్తలను అక్కున చేర్చుకుంటున్న వైనం
### నేడు మార్కాపురంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 23)**

ఉన్నత చదువులు చదివిన ఆయన దేశ విదేశాల్లో ఉండి మంచి ఉద్యోగం చేయకల్గిన అవకాశాలు మెండుగా ఉన్న వాటన్నింటిని పక్కన పెట్టి తండ్రి రాజకీయానికి అండగా ఉంటూ యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు మన కందుల విగ్నేష్‌రెడ్డి. ఆయనే ప్రస్తుత మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు. రాజకీయ వారసుడు కూడా...! కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకునే సమయంలో జరిగిన యువగళం, ఇతర పార్టీ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉంటూ తండ్రి కి తగ్గ తనయునిగా మంచి పేరు సంపాదించారు. కందుల నారాయణరెడ్డి మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాలని, వెలిగొండ ప్రాజెక్టుకు రూ.3,500 కోట్లు కేటాయించాలని నియోజకవర్గ పాదయాత్ర చేసిన సమయంలో సైతం తెరచాటున ఉండి వ్యూహరచన చేశారు. పాదయాత్రకు వెళ్ళే ప్రతి గ్రామానికి ముందుగానే చేరుకుని అక్కడ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. లోకేష్ యువగళంలో లోకేష్‌బాబుతో అడుగులో అడుగు వేస్తూ నియోజకవర్గంలో జరిగిన ఆయన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో సఫలీకృతమయ్యారు. నారాయణరెడ్డి మార్కాపురం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు నెరుపుతూ తండ్రి బాటలో పయనిస్తున్నారు. గడిచిన ఎన్నికల సమయంలో తన తండ్రి కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదం దృష్ట్యా పూర్తిగా ప్రజల మధ్యకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. ఆ సమయంలో తండ్రి కందుల నారాయణరెడ్డికి అన్నీ తానై ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో తండ్రి ని మించి పని చేసి అందరి చేత శభాష్ అని పించుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నియోజకవర్గ కేంద్రమైన మార్కాపురంలో విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. విగ్నేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా షణ్ముఖ వెలుగు అందిస్తున్న ప్రత్యేక కథనం...!




**యువతకు ఆదర్శం :** కందుల విగ్నేష్‌రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుకు కావడంతో ఎక్కువగా యువతతో సత్సంబంధాలు పెట్టుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామానికి కనీసం ఇద్దరు చొప్పున విగ్నేష్‌రెడ్డికి అనుచరులుగా ఉన్నారు. వారితో సఖ్యతగా ఉంటూ ఆయా గ్రామాల్లోని టీడీపీ నాయకులు, పెద్దలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నారు. పెద్దల సలహాలు స్వీకరిస్తూ నాయకుల మాటలు వింటూ తెలుసుకున్న సమస్యలను తన తండ్రి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమయ్యేలా కృషి చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఎలాంటి అరమరికలు లేకుండా నేరుగా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఏ చిన్న సమస్య తెలిసినా విగ్నేష్‌రెడ్డి దృష్టికి తీసుకురావడం ఇటీవల కాలంలో పెరిగాయి. దీంతో యువత సైతం ఆయనను ఆదర్శంగా (తరువాయి 6లో...)







# కూటమి ప్రభుత్వంలో ఒక వైపు అభివృద్ధి - మరోవైపు సంక్షేమం

## మార్కాపురం ప్రాంతాన్ని బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుతా
## గ్రామ ప్రాంతాలను - పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తా
## గ్రామసభ'లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 23)**

గ్రామ పంచాయతీలను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం స్వర్ణ గ్రామపంచాయతీ పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది అన్ని మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దరిమడుగు గ్రామపంచాయతీలో గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు అంశాలతో గ్రామీణాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 వేల 326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజున గ్రామసభలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు పాల్గొని గ్రామీణాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాలుగు అంశాలపై చర్చించి తీర్మానం చేయనున్నారు. మొదటి అంశంలో ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంపై చర్చించనున్నారు. రెండో అంశం కింద మురుగు కాలువలు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, వీధి దీపాలు, సిమెంట్ రహదారులు, ఘనవ్యర్థాల నిర్వహణపై చర్చిస్తారు. అలాగే మూడో అంశంగా గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణంతోపాటు గ్రామాల నుంచి మండల కేంద్రాలకు లింక్ రోడ్లపై చర్చలు జరుపుతారు. నాలుగో అంశంగా ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి సదుపాయాల కల్పన, పశువుల పెంపకంపై చర్చించనున్నారు. గ్రామసభల ద్వారా ప్రజలందరికీ ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించి ఇందులో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని సర్కార్ భావిస్తోంది. 2019 నుంచి 24 వరకు రాక్షస పాలన పోయి 2024 లో రామరాజ్యం ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో కేవలం ఏడూ కిలోమీటర్ల వరకే సీసీ రోడ్లు వేయించారు అన్నారు. 2014 నుంచి 19 వరకు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో 87 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాలని తెలిపారు. రాబోయే రోజులలో మార్కాపురం నియోజకవర్గానికి 40 కోట్లు నిధులు శాంక్షన్ చేపించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మార్కాపురం నియోజకవర్గంలో ఒక మోడల్ విలేజ్ గా తీర్చా తిరగటానికి తరబడి మండలం లోని బుడ్డ పల్లి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చి దిద్దినందుకు ప్రయత్నిస్తున్నాను తెలిపారు. గ్రామాన్ని కేవలం 6 నెలల్లోనే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. పల్లెటూరు ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా తీర్చిదిద్దటమే మా కోటము ప్రభుత్వం యొక్క లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా ఐటిడిటీ వారు జమ్మనపల్లి టు పుచ్చుకయపల్లి రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కారం చేసుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో నీటి ఎద్దటి తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులతో మాట్లాడి నీటి ట్యాంకర్లు సాంక్షన్ చేపించాలనే తెలిపారు. ఎన్ఆర్‌జెసి ద్వారా పంచాయతీ అభివృద్ధికి మూడు కోట్ల 15 లక్షలు నిధులు మంజూరు చేపించారని తెలిపారు. పశ్చిమ ప్రకాశం చిరకాల వంశ అయినటువంటి శ్రీ పులసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును అతి త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించి నీళు వదులుతామని అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు వెలిగొండ ప్రాజెక్టుకు చేసింది ఏమీ లేదంటూ వచ్చిన నిధులు కాజేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మార్కాపురం ప్రాంతవాస్తులకు త్వరలో మార్కాపురం జిల్లాగా ప్రకటిస్తామని తెలిపారు. ఇవే గాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దకే కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తోట చందన ఎమ్మార్వో చిరంజీవి మరియు మండల కన్వీనర్ రామాంజ నేయులు రెడ్డి, గ్రామ సర్పంచి గౌతమ్, నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాసులు యాదవ్, కాయ కాకుల శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జనహిత వాత్సల్య సంస్థకు రూ.5 లక్షల విరాళం అందించిన వేమిరెడ్డి దంపతులు

## రూ.5 లక్షల చెక్కును అందించిన వేమిరెడ్డి దంపతులు
## గత 36 ఏళ్లుగా సంస్థకు వెన్నుదన్నుగా నిలుస్తూ సహాయసహకారాలు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)**

టీడీపీ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు సిటీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తమ ఉదారతను మరోసారి చాటుకున్నారు. నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదలకు అండదండలు అందించే నెల్లూరులో ఉన్న జనహిత వాత్సల్య సేవా సంస్థకు 5 లక్షల డొనేషన్ అందించి గొప్ప మనసు చాటుకున్నారు. ఈ మేరకు నెల్లూరులోని ఎంపీ నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావు గారికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా వాత్సల్య సేవా సంస్థకు వేమిరెడ్డి దంపతులు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని విధాలా అండదండలు అందిస్తున్నారని చెప్పారు. ఏటా ఆగస్టు నెలలో సంస్థ నిర్వహణ కోసం 5 లక్షలు అందించడం చిన్న విషయం కాదన్నారు. దళిత విద్యార్థులకు వాత్సల్య విద్యా సంస్థ ద్వారా ఉచిత విద్యను అందించడం

8

# ఒంగోలు పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 23)**

స్వాతంత్ర్య పోరాటంలోనూ, రాష్ట్రాభివృద్ధిలోనూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోషించిన పాత్ర అజరామరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాల శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి మంత్రితోపాటు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాధ సుజాత

వూలవూలలు

ఎే సి







పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను వారు తిలకించారు. టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్ కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, టంగుటూరి తన సంపాదనను అంతా దేశసేవ కోసం వెచ్చించిన మహనీయుడన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యంగా సైమన్ కమిషన్. క్విట్ ఇండియా ఉద్యమం. ఉప్పు సత్యాగ్రహం వంటి వాటిలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తితో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పోరాట యోధునిగా, పరిపాలనా దక్షునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రకాశం పంతులు మన జిల్లా వాస్తవ్యులు కావడం మన అదృష్టమని వ్యాఖ్యానించారు. మేయర్ మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళ తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ప్రకాశం (తరువాయి 8లో...)

# ఉలవపాడు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 23)**

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ విజయమ్మ అధ్యక్షతనలో 2024-2025 సంవత్సరానికి ఈ కార్యక్రమానికిసంబంధించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించిన పనుల ప్రణాళిక మంజూరుకు గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయ పంచాయతీ సెక్రెటరీ విజయమ్మ అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులు, ఎంజిఎన్ఆర్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# యువతకు ఆదర్శం...

# మన కందుల విగ్నేష్‌రెడ్డి









పరిష్కారమయ్యేంత వరకు పట్టువదలని విక్రమార్కుడిలా సాధిస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది టీడీపీ నాయకులు సైతం విగ్నేష్‌రెడ్డికి వారి గ్రామ సమస్యలను నేరుగా చెబుతున్నారు. కాగా అది గ్రామ సమస్య అయితే పార్టీలకు అతీతంగా సమస్యను పరిష్కరించేందుకు విగ్నేష్‌రెడ్డి కృషి చేస్తూ తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు పొందుతున్నారు.

**ప్రజా సమస్యలు పరిష్కరించడంలో దిట్ట**

తమ సమస్యలు తెలుపుకునేందుకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దగ్గరకు వచ్చిన ప్రజల సమస్యలు తండ్రి వింటున్న క్రమంలోనే తనయుడు విగ్నేష్‌రెడ్డి వింటూ ఈ సమస్యను ఈ విధంగా పరిష్కరిద్దామంటూ పార్టీ నాయకులతో సంప్రదింపులు చేసి తండ్రి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళుతున్నారు. తండ్రి నారాయణరెడ్డి శాఖల వారీగా నిర్వహించే ప్రతి సమావేశంలోనూ విగ్నేష్‌రెడ్డి సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను సిద్ధం చేస్తూ తెరచాటు నుండే తండ్రికి పలు సూచనలు, సలహాలు ఇస్తూ తండ్రి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళుతున్నారు. ఉన్నత విద్యావంతుడు కావడంతో ఇది విగ్నేష్‌రెడ్డికి బాగా కలిసొస్తుంది. దీంతో అధికారులు సైతం విగ్నేష్‌రెడ్డి అంటే అభిమానంగా మాట్లాడతారు. ఆప్యాయంగా పలుకరిస్తారు. తండ్రికి తగ్గ తనయునిగా రాజకీయ వారసునిగా భవిష్యత్‌లో మంచి ఉన్నత స్థాయికి ఎదుగుతావని విగ్నేష్‌రెడ్డి గురించి టీడీపీ నాయకులు బహిరంగంగానే చెబుతుంటారు.

**కష్టపడ్డ కార్యకర్తలను అక్కున చేర్చుకుంటూ....**

పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన తండ్రి ఎమ్మెల్యేగా ఓటమి చెందినపుడు అండగా ఉన్న కార్యకర్తలను, జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన తండ్రి గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలను రెండు కళ్ళుగా చూసుకుంటూ విగ్నేష్‌రెడ్డి అండగా ఉంటున్నారు. ఒకానొక సందర్భాల్లో తన తండ్రి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అందుబాటులో లేని సమయంలో పార్టీ కోసం, కష్టపడ్డ కార్యకర్తల కోసం, విగ్నేష్‌రెడ్డి కఠినమైన నిర్ణయాలు సైతం తీసుకుంటున్నారు. అయినా ఎక్కడా ప్రతిపక్షాల విమర్శలకు తావు లేకుండా ప్రతి పక్షాల చేత సైతం శభాష్ అనిపించుకుంటున్నారు.

ఈ క్రమంలోనే విగ్నేష్‌రెడ్డి రాజకీయంగా ఓనమాలు నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి భవిష్యత్‌లో తండ్రికి తగ్గ తనయునిగా పరిణితి చెందిన రాజకీయ నేతగా, కందుల వారసునిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు...!

**ఈ వార్తను మొదటి పేజీలో హాఫ్ పేజీ ఐటమ్‌గా ఇస్తూ మొదటి పేజీలో ఫొటో నెం. 100 నుంచి 104 వరకు వాడగలరు. ఫొటో నెం. 100 నుంచి 108 వరకు వాడగలరు.**

తీసుకుంటూ విగ్నేష్‌రెడ్డికి అభిమానులుగా మారుతున్నారు. పార్టీలకు అతీతంగా విగ్నేష్‌రెడ్డితో చేతులు కలుపుతున్నారు.

**తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు**

రాజకీయంగా పట్టువదలని విక్రమార్కునిలా పేరున్న కందుల నారాయణరెడ్డి కి తగ్గ తనయునిగా విగ్నేష్‌రెడ్డి సైతం అదే బాటలో పయనిస్తున్నారు. ఎవరైనా నేరుగా వచ్చి తమ సమస్యలను తెలిపితే ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలకు సైతం వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సమస్య

## కంభం పట్టణంలో ర్యాలీ నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 23)**

భవననిర్మాణ కార్మికులు స్తంభించి పోతున్న భవననిర్మాణ కార్మిక వ్యవస్థపైన ఆవేదన చెందుతూ ర్యాలీ చేపట్టారు. ఇందులో భాగంగా ఉచిత ఇసుక విధానం అమలు చేయాలనీ, కంభం పట్టణంలో ఇసుక స్టాక్ చేసుకొనే అవకాశం కల్పించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల భవననిర్మాణ కార్మికులు ఒంగోలు జిల్లా సీఐటీయూ నాయకులు పాల్గొని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్. ఖాజావలి, ఉపాధ్యక్షులు షేక్. మహబూబ్ బాషా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుక విధానం సరిగా అమలు చేయలేదని కనీసం కూటమి ప్రభుత్వం పైన నమ్మకంతో కూటమి ప్రభుత్వ విజయానికి ముఖ్యపాత్ర పోషించిన కార్మికులు నాలుగు నెలలుగా పనులు లేక తల్లడిల్లి పోతున్నారని ఇకనైనా కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఆవులయ్య మాట్లాడుతూ కంభం మండల కన్వీనర్ షేక్. అన్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక కొరత విపరీతంగా పెరిగిపోయిందని, దీనివలన రాష్ట్రంలో ఉన్న ముప్పై లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని ఇసుక లేని కారణంగా రాష్ట్ర కార్మికులు అందరూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలన్నారు. అలాగే ఇసుక నిల్వ కోసం కంభం పట్టణంలో తగిన స్థలం ఉందని గిద్దలూరుకి వెళ్లి ఇసుక తెచ్చుకోవాలంటే చుట్టుప్రక్కల గ్రామాల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కంభం పట్టణంలో కూడా ఇసుక నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారుల ద్వారా కూటమి ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో కంభం మండల భవననిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు సయ్యద్. కొత్తూరు, కోశాధికారి నాగెళ్ల జర్మియా,సహాయ కార్యదర్శులు అవ్వారి వెంకటేశ్వర్లు, పిక్కిలి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న శ్రీగిరిలో గోకులాష్టమి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)**

ఈ నెల 27వ తేదీ మంగళవారం గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సి.వి.రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు. ఉదయం 8 గంటలకు గో పూజ, యాదవ రాజుల సన్మాన కార్యక్రమం జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## గ్రామ సభలతో గ్రామాలు అభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)

గ్రామ సభలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బిజెపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైసి యోగయ్య యాదవ్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఒంగోలు మండలం యరజర్ల గ్రామములో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. తొలుత ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి సందర్భముగా ప్రకాశము భవన్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి , ఒంగోలు ఎంఎల్ఏ దామచర్ల జనార్ధనరావు, జిల్లా కలెక్టర్ తమీ ము అన్సారియా హాజరయ్యారు. ఇతర అధికారులు వారితో కలిసి పాల్గొని టంగుటూరి ప్రకాశం పంతులుకు ఘన నివాళులర్పించారు. బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనం వైసీ యోగ య్యయాదవ్, అనంతరం ఒంగోలు ఎంఎల్ఏ దామచర్ల జనార్ధనరావు తో కలిసి యరజర్ల లో జరిగిన గ్రామ సభలో బిజెపి తరపున పాల్గొన్న యోగయ్యయాదవ్ మాట్లాడుతూ గ్రామములోని పౌరులు అందరూ కలిసి కూర్చొని గ్రామానికి కావలచిన పనులకు చర్చించుకోవాలని ప్రభుత్వము ఏర్పాటు చేసిన సభే గ్రామ సభ అన్నారు. గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే దేశం బాగుంటుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్షల కోట్ల రూపాయలు గ్రామాల అభివృద్ధి కోసం వెచ్చి స్తున్నారు అని, గత ఐదు సంవత్సరాల వైఎస్ఆర్సీపీ అరాచక ప్రభుత్వము గ్రామాల అభివృద్ధి పట్టించుకోలేదని, చివరకు కేంద్ర ప్రభుత్వము సర్పంచుల బ్యాంక్ అకౌంట్‌కు జమచేసిన 13000వేల కోట్ల రూపాయల ను ఆనాటి ప్రభుత్వము తమ సొంత ప్రభుత్వ ఖాతాలకు జమ చేసి మోసం చేసిందన్నారు. చివరకు సర్పంచుల దగ్గర డబ్బులు లేక అనేకమంది సర్పంచులు ఆత్మ హత్యలు చేసు కున్నారని, గ్రామాలలో రోడ్లు లేవు, వీధి దీపాలు లేవు, పారిశుద్ధ్యం లేక గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైయ్యాయి.

అలా కాకుండా ఎన్డీయే ప్రభుత్వము రాష్ట్రములో చంద్రబాబు నాయుడు నాయకత్వములో అభివృద్ధి చెందుతుంది అనే నమ్మకంతో 15 ఆర్థిక సంఘం నిధులు దాదాపు 1453కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కేంద్రములో రాష్ట్రములో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే భవిష్యత్తులో పనులు జరుగుతాయని, ఏది ఏమైనా గానీ జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అరాచక, అహంకార ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాటం చెప్పారన్నారు. ఎన్డీయే కూటమి పార్టీలు కలసి కట్టుగా పనిచేస్తాయని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 23)**

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగరాజకుంట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మన పంచాయతీ, మన సాధికారత పేరుతో ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళలో గ్రామాలను గాలికొదిలేసిందన్నారు. గ్రామాలకు రావాల్సిన నిధులను సైతం దారి మళ్ళించి వారికిష్టం వచ్చినట్లు ఉపయోగించి గ్రామాలను నాశనం చేశారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు 87 రకాల పనులు, వేతనాలకు రూ.4500 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. గ్రామాల అభివృద్దే రాష్ట్రాభివృద్ధి అని గ్రహించి ఈ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్, సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజకుమారి, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## టంగుటూరి ప్రకాశం పంతులకు జిల్లా కలెక్టర్ నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఆత్మకూరు, ఆగస్టు 23)**

ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జడ్పీ సీఈఓ కన్నమ నాయుడు, ఆత్మకూరు ఇంచార్జి ఆర్డీఓ ప్రేమ్ కుమార్, గ్రామ సర్పంచ్ దొరసానమ్మ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రకాశం జిల్లా శాఖ, జిల్లా ఆధ్వర్యంలో ఒంగోలు లోని లాయర్ పేట, రైతు బజార్ సెంటర్ దగ్గర గల ప్రకాశం పంతులు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి కేకు కట్ చేసి ఆ మహనీయుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యజిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రకాశం పంతులుకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## 13వ లైన్‌లో కాలువల పూడికలు తీసివేత





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు, 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర తెలుగునాడు అంగన్వాడి-డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి , సచివాలయం అడ్మిన్ వల్లెపు నాగలక్ష్మి , బూత్ ఇన్చార్జి గుంజి విజయలక్ష్మి ఆధ్వర్యంలో 13వ లైన్లో కాలువలు పూడికలు తీయించారు.

## పొదిలి ఎస్ఐ వి వేమనను కలిసిన పలువురు టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 23) పొదిలి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి వేమనను పలువురు టీడీపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో ఆవులూరి ఎలమంద, టిడిపి మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ముల్లా ఖయ్యూం, వీరిశెట్టి సురేష్ ఉన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లు రేషన్ కార్డులు కావు మోడీ చంద్రబాబు గుర్తుంచుకోవాలి

## ఆగస్టు 25న విజయవాడలో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సదస్సు ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ

## తాంబూలాలు ఇస్తాం తన్నుకు చావండి అన్నట్టుగా ఉన్న సుప్రీం కోర్టు తీర్పు

### దళిత నేత నీలం నాగేంద్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)

ఎలా బడితే అలా ఇచ్చేదానికి ఎస్సీ రిజర్వేషన్లు రేషన్ కార్డులు కాదని ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుంచుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సదస్సు ఆహ్వాన కరపత్రాలను నాగేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్లను గాని, ఎస్సీ కులాల జాబితాలను గాని సవరించే అధికారం సుప్రీం కోర్టుకు లేదన్నారు. 9వ షెడ్యూల్లో పొందుపరచబడిన ఎస్సీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకునే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందన్నారు. మోడీ, చంద్రబాబు వంటి దళిత వ్యతిరేక మనువాద శక్తులు ఎస్సీ రిజర్వేషన్లకు విఘాతం కల్పిస్తారని ముందుగానే ఊహించిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ రిజర్వేషన్లను ఎవరూ కదిలించకుండా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చారన్నారు. మోడీ నియంతృత్వ పాలనలో రెండు సందర్భాల్లోనే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాలను అమలు చేయకుండా వెనక్కి తీసుకుందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ సంస్కరణలపై ప్రజాందోళనతో మోడీ సర్కార్ వెనకడుగు వేసిందన్నారు. ప్రజల్లో రోగనిరోధక శక్తి తగ్గిపోతున్నట్టే సోషల్ రెస్పాన్సిబిలిటీ కూడా తగ్గిపోయిందని, కానీ దళితులు అనితర సాధ్యమైన పోరాట పటిమతో దళిత వ్యతిరేక అట్రాసిటీ చట్టం సంస్కరణలపై కేంద్రం మెడలు వంచారన్నారు. దీన్ని మనసులో ఉంచుకొని మనువాదులు మోడీ మార్గదర్శకత్వంలో ఎస్సీల ఐక్యతను బలహీనపరిచేందుకు వర్గీకరణను ముందుకు తెచ్చారన్నారు. దేశ చరిత్రలో ఏ ప్రధాని కూడా ఒక కుల సంఘం మీటింగ్ కు వచ్చిన చరిత్ర లేదని, కానీ మోడీ ఎంఆర్పిఎస్ సభకు హాజరై, దళితుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు. పార్లమెంటులో బలం లేకనే దళిత వ్యతిరేక వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అమలు చేయాలని చూస్తున్నారని నాగేంద్ర మండిపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది అని సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు చెప్పటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు మాండేటరీ కాదన్నారు. తాంబూలాలు ఇచ్చాము తన్నుకు చావండి అన్నట్టుగా సుప్రీంకోర్టు దళితుల మధ్య అనైక్యతకు కారణమైందన్నారు. దళిత ఐక్యతను కోరుకునే వ్యక్తులు ఇప్పటికే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేశారన్నారు. దళితుల అభివృద్ధి వర్గీకరణతో సాధ్యం కాదని, క్రిమిలేయర్ అమలు చేయడం ద్వారా మాత్రమే అడ్డదుగునున్న దళిత గిరిజనుల అభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని, క్రిమిలేయర్ ఉండాలని సుప్రీం కోర్టు చెబితే, క్రిమిలేయర్ అమలు చేయబోమని చెప్పటానికి మోడీ ఏమైనా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారా అని నాగేంద్ర ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారాల గురించి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వర్గీకరణ అమలు చేస్తాం – క్రిమిలేయర్ అమలుచేయం అని మోడీ చెప్పటం వెనుక మనువాదుల కుట్ర ఉందని రుజువు అవుతుందన్నారు. ఆగస్టు 25 ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్ సమీపంలో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సదస్సుకు సుప్రీం కోర్టు న్యాయవాదులు, రాజ్యాంగ నిపుణులు హాజరవుతున్నారని, ఎస్సీల ఐక్యతను కోరుకునే ప్రజలు ప్రజాస్వామిక వాదులు సదస్సుకు హాజరుకావాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. కరపత్రాలను ఆవిష్కరించిన వారిలో దళిత నాయకులు కాకుమాను రవి, దేవరపల్లి గోపి, కసుకుర్తి ప్రసాద్, మక్కెన వర కుమార్ ఉన్నారు.




# కేసుల పరిష్కారానికి కక్షిదారులందరూ సహకరించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)



ఇరు వర్గాల ఆమోదంతో కేసుల పరిష్కారానికి కక్షిదారులందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి అన్నారు. సెప్టెంబర్ 14వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని, కేసుల పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా పరిహారపు చెల్లింపు కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వివాహ సంబంధ వ్యాజ్యాలు, అన్ని రకాల సివిల్ కేసులు ఇరువురి యొక్క ఆమోదంతో పరిష్కరించబడతాయని ఈ అవకాశాన్ని న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల్లో ఉన్నవారు ఉపయోగించుకొని వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించుకున్న కేసులలో తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు. కోర్టులలో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందవచ్చునని తెలియజేశారు. ప్రీసెట్టింగ్ రూపంలో ఇరు వర్గాల ఆమోదంతో ముందస్తుగా వ్యాజ్యాలు పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంబంధిత న్యాయవాదులు, మీడియేషన్ న్యాయవాదులు సహకరిస్తారని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులు ప్రభుత్వ అధికారులు న్యాయవాదులు ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

# ఉపాధి హామీ పనులతో గ్రామాలు అభివృద్ధి

### సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ







(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 23)

మన పంచాయతీ, మన సాధికారత పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై కుంచేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే మునుపెన్నడూ లేని విధంగా గ్రామీణ మౌలిక సదుపాయాలు, నీటి సంరక్షణ కింద 49 రకాల పనులు, వ్యవసాయ అనుబంధ పనుల కింద 38 రకాల పనులకు ప్రాధాన్యతను బట్టి గుర్తించి గ్రామానికి అవసరమైన వాటిని గుర్తించి వాటి పనులు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి అంటేనే టీడీపీ అని తెలిపారు. ప్రజలు అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమిని అత్యధిక సీట్లతో గెలిపించారని, ప్రజలను అభివృద్ధి బాట పట్టించేందుకు అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల ద్వారా గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), టీడీపీ నాయకులు పేరం గోవిందరెడ్డి, ఏపిఓ టి వెంకట్రావు, పంచాయతీ సెక్రటరి నారాయణ, ఉపసర్పంచ్ నాగిరెడ్డి, గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు,ఉలవపాడు, ఆగస్టు 23)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యులు ఏ పదవిలో ఉన్న ప్రజల ప్రాణ రక్షణకే కృషి చేస్తారు

### శాఖవరపు వేణుగోపాల్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

వైద్యులు ఏ పదవిలో ఉన్న ప్రజల ప్రాణ రక్షణకే కృషి చేస్తారని పి.హెచ్.పి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం పొగతోటలో డాక్టర్ కృష్ణమూర్తికి జి.జి.హెచ్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డా.కృష్ణమూర్తి ఏ పదవిలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉన్నాడని, సామాన్య ప్రజలకు అత్యంతత ఉన్నతమైన సేవలు అందిస్తున్నాడని ఆయన కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రిలో సలహా, సహకారాలు అందించడంలో డా.కృష్ణమూర్తి ముందుంటున్నాడన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు సామాన్యులకు వైద్య సేవలు అందించడంలో డా.కృష్ణమూర్తి అందుబాటులో ఉన్నాడని ఆయన అన్నారు. వైద్యులకు రిటర్మెంట్ పదవి ఉన్నంత ప్రాధాన్యత ఉండదని, వైద్య సేవలు అందించడమే వారి కర్తవ్యంగా భావిస్తారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణమూర్తిని శాలువా, పూల మొక్కతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నరసాపురం ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# అల్లినగరం ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 23)

కొమరోలు మండలంలోని అలీనగరం శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్




సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి , ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలతో, పూలతో ఘనంగా నివాళులర్పించి జేజేలు పలికారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రకాశం బ్యారేజ్ వంటి వాటిని నిర్మించుటకు ఎంతో కృషి చేశారని తెలిపారు. లండన్‌లో బారిష్టర్ చదివి మద్రాస్ హైకోర్టులో ప్రముఖ న్యాయవాదిగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. ఆంధ్ర కేసరి బ్రిటిష్ వారు తుపాకులకు ఎదురెళ్ళిన అత్యంత ధైర్యశాలి అని తెలిపారు. ఆంధ్ర కేసరి మన ప్రకాశం జిల్లాలోని వినోదరాయుడుపాలెంలో జన్మించి ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన కారణంగా మన జిల్లాను ప్రకాశం పేరుతో ఏర్పాటు చేశారని, దాసరి గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుజాత, శివరం ప్రకాశరావు, చంద్రమోహన్, గురవయ్య, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వం గ్రామాలకు పూర్వవైభవం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో శుక్రవారం కాకుపల్లి గ్రామ సభలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , కాకుపల్లి గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు పేరుకే కానీ ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత గత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ గ్రామ సభలు గ్రామాలకు పూర్వవైభవం తెచ్చేందుకు మంచి ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పంచాయతీలోని నిధులను పక్కదారి పట్టించిన ఘనత వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో బ్లీచింగ్ చల్లేందుకు కూడా డబ్బులు లేవని కాకుపల్లి గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేసినదానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాల్మన్, టిడిపి నాయకులు కోసూరు కేశవులు, ఈశ్వరయ్య, శివకుమార్, రాజగోపాల్ రెడ్డి, మహిధర్ రెడ్డి, వెంకటరత్నం, వేణు, మోహన్ రావు, నారాయణ, శ్రీనయ్య, మస్తానయ్య, బుజ్జమ్మ, సూర్యం, నిరంజన్, బి శ్రీను, సురేంద్ర, రాము, ఎం.శివ, మనోహర్, శ్రీహరి, రవి, హరి, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులు బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 23)



ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మార్కాపురం ప్రాంతీయ కార్యాలయం పరిధిలో పనిచేసే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ల సమావేశం ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈరోజు జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎం.రఘురాం, హెడ్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ రసూల్ సాహెబ్, రీజనల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ భువనేశ్వర్, బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజినెస్ కరస్పాండెంట్ల పనితీరును రివ్యూ చేయడం జరిగింది. గ్రామీణ బ్యాంకుల్లో నెంబర్ వన్ స్థానంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ తమ పరిధిలో ఉన్న ఖాతాదారులకు అందిస్తున్న వివిధ డిపాజిట్ పథకాలు రుణ సౌకర్యాలు సామాజిక భద్రతా స్కీములు గురించి వివరిస్తూ బ్యాంకు పురోభివృద్ధికి బిజినెస్ కరస్పాండెంట్ల సహకారం ఎంతో అవసరమని కోరారు. ఏప్రిల్ నుంచి జూన్ నెల వరకు మంచి పనితీరు ప్రదర్శించిన బ్యాంకు ప్రతినిధులకు అవార్డుల బహూకరణ కూడా జరిగింది. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ప్లాటినం సేవింగ్స్ బ్యాంక్ ఖాతా, ప్లాటినం కరెంట్ ఖాతాల ద్వారా ఖాతాదారులకు ఎటువంటి అదనపు చార్జీలు లేకుండా వివిధ నగదు జమ, బదిలీ అవకాశాలు కలగచేస్తున్నట్టు, అన్ని ఇతర బ్యాంకులు కంటే ఫిక్స్ డిపాజిట్లపై ప్రగతి కుబేర్ పథకం ద్వారా 444 రోజుల కు అధిక వడ్డీ 8.30% చెల్లిస్తున్నట్లు, ఖాతాదారులు లావాదేవీల నిర్వహణకు బ్యాంకు ను సంప్రదించకుండా ఇంటి నుండే నిర్వహించడం కోసం మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, డిజి ఖాతా, క్యూఆర్ కోడ్స్, యూపీఐ, వాట్సాప్ బ్యాంకింగ్ వంటి సౌకర్యాలను కలుగజేస్తున్నారని, ఖాతాదారులు ఈ పథకాలను విరివిగా ఉపయోగించుకొని బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది. రైతులకు వ్యవసాయ రుణాలు, పాడి పశువుల రుణాలు, పొదుపు సంఘాల మహిళలకు రుణాలు, ముద్ర రుణాలు, విశ్వకర్మ రుణాలు, ప్రధానమంత్రి సబ్సిడీ పథకాలు, గృహ నిర్మాణం కొరకు, సోలార్ ఫెన్సింగ్ కొరకు, సోలార్ విద్యుత్ కొరకు వివిధ రకాల రుణాలు పిల్లల ఉన్నత చదువుల కొరకు రుణ సౌకర్యాలు కలుగ చేస్తూ సామాజిక బాధ్యతగా సామాజిక భద్రతా స్కీములు జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష భీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి స్కీములు అందుబాటులో ఉంటున్నట్లు తెలియజేశారు భారత దేశ పురోభివృద్ధి గ్రామీణ అభివృద్ధి మీద ఆధారపడుతుందని మహాత్మా గాంధీ చెప్పిన ఆచరణ మూలంగా పనిచేస్తున్న గ్రామీణ బ్యాంకులో గ్రామీణ అభివృద్ధికి సహకరించడం కోసం తమ బ్యాంకు ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించి వారి ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ బ్యాంకు యొక్క డిపాజిట్ రుణ సాంకేతిక జీవిత బీమా వంటి ఆర్థిక సౌకర్యాలను ఆరోగ్య భీమా సౌకర్యాన్ని కలగచేస్తున్నట్టు తెలియజేశారు.





# ఒంగోలు పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు





పంతులు అని, లక్ష్య సాధనలో నేటి యువత టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ. కె. నాగేశ్వరరావు, ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనహిత వాత్సల్య సంస్థకు రూ.5 లక్షల విరాళం అందించిన వేమిరెడ్డి దంపతులు

సంతోషంగా ఉంటుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా.. సంస్థలోని నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదల బాగోగులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని వివరించారు. మంచి నీటి సదుపాయం వంటి ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులను సంస్థ కార్యదర్శి సాంబశివరావు, గిరి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## టీడీపీలో చేరిన 16 మంది కౌన్సిలర్లు సైకిల్ ఖాతాలో మాచర్ల మున్సిపాలిటీ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 23)

మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో 31 వార్డులు కూటమి ప్రభుత్వం వచ్చాక ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇంతకుముందే టీడీపీలో చేరిన 14 మంది కౌన్సిలర్లు మాచర్ల మున్సిపాలిటీలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 16 మంది వైసీపీ కౌన్సిలర్లు తాజాగా టీడీపీలో చేరారు. దాంతో మాచర్ల మున్సిపాలిటీ టీడీపీ ఖాతాలో చేరింది. మాచర్ల మున్సిపల్ చైర్మన్ చిన్న ఏసోబు వారం కిందటే రాజీనామా చేయగా... వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావును నేడు చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో పోలూరు నరసింహారావు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. పోలూరు నరసింహారావు ఇప్పటికే మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో 31 వార్డులు ఉండగా... ఇటీవలే 14 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. తాజాగా 16 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరడంతో టీడీపీకి ఎదురులేకుండా పోయింది.

## మీకు తెలుసా అనే కార్యక్రమంతో విద్యార్థులకు అవగాహన




(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 23)

హెచ్ఐవి సుఖ వ్యాధులు వాటి రుగ్మతల వలన వచ్చే నష్టాలను తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు హాండ్స్ ఆఫ్ కమ్యూనిటి ప్రాజెక్టు ఆధ్వర్యంలో శు క్రవారం అవగాహన సదస్సు జరిగినది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రాజెక్టు మేనేజరు కటికల విజయ కుమారి, హెచ్ఐవి మీకు తెలుసా హెచ్ఐవి ఎయిడ్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టీచర్స్ పాల్గొన్నారు ప్రభుత్వ వైద్యశాల నుండి ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీమతి శేషు కుమారి , ప్రవీణ్, శ్రీ నాయక్ హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని ఈ వ్యాధికి చికిత్స లేదు నివారనే మార్గం ఇది నాలుగు విధాలుగా వ్యాప్తి చెందుతుందని హెచ్ఐవి ఎలా రాదు వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు హెచ్ఓసి స్టాఫ్ శ్రావణి ప్రసన్న , పి, ఈఎస్, రిప్కా రిప్లై భవాని హసీనా విజయ తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు పట్టణ ప్రధాన సమస్యను పరిష్కరిస్తాం

### పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తాం

### ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 23)



గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్ రైల్వే గేట్ వద్ద ప్రజలు ఎదుర్కొనుచున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గిద్దలూరు పర్యటనకు వచ్చిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే ముత్తుములతో కలిసి రాచర్ల రోడ్ కేంద్ర లొని రైల్వే గేట్ ను పరిశీలించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించటానికి ఆర్ఓబి నిర్మాణ ఆవశ్యకత ఎంతో ఉందని, సంబంధిత రైల్వే అధికారులతో పాటు ఆర్ బి నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్డీయే ప్రభుత్వం గిద్దలూరు పట్టణ ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రధానమైన రైల్వే గేట్ సమస్యను పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈరోజు స్థల పరిశీలన చేయటం జరిగిందని అన్నారు. అతి త్వరలోనే నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే ఆర్ఓబి నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే గుంటూరు జోనల్ అధికారి, ఆర్ ఓబి, రెవెన్యూ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోల్ కత్తా ఘటనపై నిరసన చేపట్టిన ఒంగోలు లాయర్లు

### నగరంలో ర్యాలీ నిర్వహించి చర్చి సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి నినాదాలు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం చేసిన దోషులను వెంటనే శిక్షించాలని ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగిశెట్టి మోహన్ దాస్, ఏల్చూరి సురేంద్రలు డిమాండ్ చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన సంఘటనకు నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఆర్‌జీ కార్ ఆసుపత్రిలో పీజీ చదువుతూ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్‌ను అతి దారుణంగా అత్యాచారం చేసి హత్య చేయటం హేయమైన చర్య అని కాలేజీ యాజమాన్యం ఆత్మహత్యగా చిత్రీకరించేటట్లు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసి విచారణ జరపటం హర్షణీయమన్నారు. ఈ కేసు సుప్రీంకోర్టు త్వరితగతిన విచారణ జరిపి దోషులను శిక్షించాలని, అలాగే కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన విద్యార్థినికి తమ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా న్యాయవాదులు సిరిగిరి సరళ, కె.అరుణ , దీప, లత తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళులు

### టంగుటూరి ప్రకాశం పంతులు గారి త్యాగం చిరస్మరణీయం

### – భావి తరాలకు ఆదర్శం – ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 30)

స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కోవూరు గ్రామంలోని పంచాయతి కార్యాలయం వద్ద గ్రామసభ వేదిక పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూల మాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధి, ఎన్టీఆర్ గారి చిత్రపటాలకు కూడా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు నిస్వార్ధ జీవితం భావి తరాలకు ఆదర్శం కావాలన్నారు. తిరుపతిలోని ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పునాదులు వేసింది ప్రకాశం పంతులు గారేనని నాడు కాటన్ దొర హయాంలో కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన బ్యారేజ్ శిథిలావస్థకు చేరుకుంటే దానిని పునర్ నిర్మించి కృష్ణా జిల్లా రైతాంగాన్ని ఆదుకున్న మహానుభావులని ప్రకాశం పంతులు గారి పాలనా దక్షతను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి సుస్మితా రెడ్డి, కోవూరు ఎంపిడిఒ శ్రీహరి, తహసీల్దారు నిత్యానంద బాబా, ఎంపిపి తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపిటిసి నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## టంగుటూరి ప్రకాశం పంతులు అందరికీ ఆదర్శం

### ఎంపీ వేమిరెడ్డి

### నివాళులు అర్పించిన అబ్దుల్ అజీజ్ గారు, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 14)

ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ అటు స్వాతంత్ర్య సంగ్రామంలోనూ, ఇటు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలోనూ ప్రకాశం పంతులు గారు కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ప్రజా సేవకు జీవితాన్ని అంకితం చేసిన ప్రకాశం పంతులు జీవితం భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. తిరుపతిలోని ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పునాదులు వేసింది ప్రకాశం పంతులు గారేనని, నాడు కాటన్ దొర హయాంలో కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన బ్యారేజ్ శిథిలావస్థకు చేరుకుంటే దానిని పునర్ నిర్మించి కృష్ణా జిల్లా రైతులను ఆదుకున్న మహానుభావులు ప్రకాశం పంతులేనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో ఐదేళ్లలో చీకట్లో మగ్గిన పంచాయతీలు

## కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు మహర్దశ



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 23)

జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో పంచాయతీలు చీకట్లో మగ్గాయని అవి నేడు వెలుగులతో నిండబోతున్నాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల నియోజకవర్గం పరిధిలోని దుర్గి కారంపూడి తో పాటు పలు మండలాలలో నిర్వహించిన గ్రామసభలు ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట వేశారని జీవం కోల్పోయిన పంచాయితీలకు ఊపిరిని ఊది బ్రతికిస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలోనే పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నుండి రూ.990 కోట్లు, జల జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా 500 కోట్ల రూపాయలు పంచాయితీ లకు సంబంధించిన ఖాతాలకు జమ చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల కాలంలో పంచాయితీలకు చెందాల్సిన సుమారు రూ. 13 వేల కోట్ల రూపాయలు తన సొంత ఖాతాలకు మళ్లించుకుని గ్రామాలకు ద్రోహం చేశారని విమర్శించారు. 2014-19 మధ్యకాలంలో టిడిపి హయాంలో పంచాయితీలలో 25 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు నిర్మించాలని గుర్తు చేశారు.

జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో గుంతల రాజ్యాన్ని గ్రామీణ ప్రజలకు పరిచయం చేశారన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500 కిలోమీటర్ల సిసి రోడ్లను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మురుగు నీటి సమస్యను పరిష్కరించేందుకు పదివేల కిలోమీటర్ల డ్రైనేజ్ నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. 2014-19 మధ్యకాలంలో చెత్త నుండి సంపద సృష్టించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేస్తే జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ సంపద కేంద్రాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డలుగా చేశారని అన్నారు. టిడిపి హయాంలో 25 లక్షల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తే జగన్ ప్రభుత్వంలో వాటిలో 60 శాతం వీధి దీపాలను ఏర్పాటు చేసి మిగిలిన వీధి దీపాల నిర్వహణ గాలికి వదిలేసిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో కనీసం బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేకుండా నిర్వీర్యం చేశారని అన్నారు.

# ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 23)

టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి బిరుదాంకితుడు స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23న ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోద రాయుని పాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారని, ఎంతో కష్టపడి విద్యాభ్యాసం చేసి లండన్‌లో బారిష్టర్



పాసై ప్రముఖ న్యాయవాదిగా సేవలందించారని, మద్రాస్‌లో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీషర్ల తుపాకీకెదురుగా గుండె చూపించి ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారని, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిదర్శనంగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడి స్వతంత్ర పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని, ఆంధ్ర రాజకీయాలలో వెలుగొందిన వ్యక్తులలో ప్రముఖుడని, ప్రత్యేకంగా రాష్ట్ర సాధనలో



నిర్ణయాత్మక పాత్ర పోషించాడని, 1953 అక్టోబర్ 1న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా ప్రజాసేవ కుడయ్యారని, ఆయన జాతికి చేసిన సేవలను గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారని, అలాంటి మహనీయులైన ప్రకాశం పంతులు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఏఆర్ ఎఎస్పీ అశోక్ బాబు,డిపిఓ ఏవో సులోచన, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామరెడ్డి, డీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై విద్యార్థులకు అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 23)

మండల పరిధిలోని భీమవరం గ్రామంలోని హైస్కూల్ నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం వారి అధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధులపై మీకు తెలుసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవీ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లింక్ వర్కర్ వీరమల్లు రవీంద్ర మాట్లాడుతూ హెచ్ఐవీ వైరస్ ఒకరి నుండి మరొకరికి 4 మార్గాలు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, కలుషితమైన సూదులు, సిరంజులు, కలుషితమైన రక్త మార్పిడి, హెచ్ఐవీతో జీవిస్తున్న తల్లి నుండి పుట్టబోవు బిడ్డకు ఈ వైరస్ సంక్రామిస్తుందని తెలిపారు. హెచ్ఐవీ అంటువ్యాధి కాదు అంటించుకోను వ్యాధి అని ఎయిడ్స్‌కి మందు లేదు నివారణ వక్కటి మార్గం అన్నారు. ప్రతివాక్కరు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి ఇలాంటి వ్యాధుల బారిన పదకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాధ్యాయుని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది లింక్ వర్కర్ భాస్కర్, విద్యార్థులు వీరమల్లు రవీంద్ర పాల్గొన్నారు.

## ప్రాతః స్మరణీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు

### డాక్టర్ జవహర్ కితాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)

దేశం కోసం, రాష్ట్ర పురోగాభివృద్ధి కోసం సర్వం త్యాగం చేసిన దివంగత ముఖ్యమంత్రి, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు భాష మాట్లాడే ప్రతి ఒక్కరికీ ప్రాతః స్మరణీయుడని ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్ పేర్కొన్నారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం సమావేశపు హాలులో శుక్రవారం జరిగిన 153 జయంతి ఉత్సవాలలో ఆయన ప్రధాన ఉపన్యాసకుడిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకాశం జిల్లా లోని ప్రతి ఒక్కరు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా యువకులు ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని డాక్టర్ జవహర్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి మాట్లాడుతూ గాంధీ సత్యానికి, ధర్మానికి నిదర్శనం అయితే ప్రకాశం ధైర్యానికి, నిజాయితీకి ముక్కుసూటి తనానికి చిహ్నం అని అన్నారు. జీవితాంతం విలువల కోసం జీవించారని ఆయన కొనియాడారు. ఏ.కే.యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ అధ్యక్షుత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మాట్లాడుతూ సైమన్ కమీషన్ మద్రాసు నగరం వచ్చినపుడు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి " ఆంధ్రకేసరి " గా దేశ వ్యాప్తంగా ప్రజల చేత కీర్తింప బడిన స్వర్గీయ ప్రకాశం పంతులు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, డి.ఓ.ఏ. సోమశేఖర్, ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ హర్ష ప్రీతం దేవ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

## ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)

మాజీ ముఖ్యమంత్రి దివంగ నేత టంగుటూరి ప్రకాశం పంతులుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 53వ జయంతి సందర్భంగా లాయర్ పేటలోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవ త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ ప్రాంతంలో బ్రాహ్మణ సంఘం నేతలు ఈ విగ్రహం ఏర్పాటుచేసి ఇక్కడ ఎప్పుడు ఆయన వర్ధంతి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.



మంగమూరుడొంక రోడ్డుకు ప్రకాశం పంతులు రోడ్డని నామకరణం చేసి దీన్ని అభివృద్ధి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామరాజు గడ్డ కుసుమకుమారి,కార్పొరేటర్ ఆదిపూడి శాండిల్య, , డివిజన్ అధ్యక్షుడు రాజేష్, మాజీ కౌన్సిలర్ పసుపులేటి శ్రీనివాసరావు, శేషయ్య, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, టిడిపి అధికార ప్రతినిధి బండారు మదన్, పొన్నలూరి శ్రీనివాసఫణి, గంజం రంగనాథ్ , ఉప్పలపాటి వంశీ, సాయి, సాక్షి సుజాత, దేనుకొండ సుబ్బయ్య బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 23)

ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ, ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళుర్పించారు. అనంతరం మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు గారు 1872 ఆగష్టు 23న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయుని పాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారని, వల్లూరులో వారి ప్రాథమిక విద్య సాగిందని, మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం పంతులు గారు ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్‌లో చదివారాని, నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారని, అనంతరం మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారని, తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారని, 1907లో, లండనులో ప్రశంసాపత్రంతో బారిష్టరు కోర్సు పూర్తిచేసుకుని భారతదేశం తిరిగివచ్చాక, ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారని, అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడని, ప్రకాశం పౌర , నేర వ్యాజ్యాలనన్నింటినీ చేపట్టేవారని, 1921లో స్వాతంత్ర్య సమరంలో అడుగుపెట్టి వృత్తిని వదలిపెట్టేనాటికి, లక్షల్లో సంపాదించిన వారి యావదాస్తినీ, దేశసేవకే ఖర్చు చేసారని, 1921 అక్టోబర్ 29న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించారన్నారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత, ప్రజలకు చేరువ కావటానికి దక్షిణ భారతదేశమంతా పర్యటించారని, 1946లో కాంగ్రెసు పార్టీ తిరిగి మద్రాసు ప్రెసిడెన్సీలో పోటీచేసి గెలిచింది. ఈ తరుణంలో 1946 ఏప్రిల్ 30న ప్రకాశం మద్రాసుముఖ్యమంత్రిగా ఎన్నికైనారని, 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితుడయ్యారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జాతికి చేసిన సేవలకు గుర్తుగా 1972 డిసెంబర్ 5న ఒంగోలు జిల్లా పేరును ప్రకాశం జిల్లాగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తే అడ్డుకుంటాం

### ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తడుకు చందు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 23)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయుడుపేట శాఖ ఆధ్వర్యంలో ఎంఈఓ మున్నిరత్నంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కుతూ యథేచ్ఛగా సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్న వారి విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . లేనియెడల ఈ విద్యాశాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో భరత్ ,తులసి,గణేష్ తదితరుల పాల్గొన్నారు.

## దోమలు నియత్రణకు ఫాగింగ్ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


### సింగరాయకొండపంచాయతీ సర్పంచ్ తాటిపర్తి వనజ పిలుపు

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 23)



మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంటు వ్యాధులు, దోమల బెడద లేకుండా గ్రామ పంచాయితీలో చేపట్టిన ఫాగింగ్‌ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తాటి పర్తి వనజ పిలుపు ఇచ్చారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలతో గ్రామ పంచాయితీలో చేపట్టిన గ్రామ సభ అనంతరం రాత్రి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్ మూలన పడడంతో పక్క గ్రామ పంచాయితీ నుండి తాత్కాలికంగా తెచ్చిన ఫాగింగ్ మిషన్‌తో గ్రామ పంచాయితీలోని వీధులు, నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేపట్టారు. ఉదయం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రజల నుండి విన్నపాలను తీసుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన పనులు, మౌలిక సదుపాయాలు, మురుగునీటి పారుదల వ్యవస్థ మరమ్మత్తులు, పూడిక తీత, ఇంటింటికి తాగునీటి కుళాయి, పలు సమస్యల పై ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎన్ డి ఎ భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు చర్చించారు. గ్రామ సభ గ్రామ సర్పంచ్ తాటి పర్తి వనజ అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి రామకోటయ్య అలియాస్ సాయి రామ కిరణ్ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ పరిధి లోని మురికి వాడలు, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్థానిక బాలాజీ నగర్ నందు సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు దోమలు నియత్రణకు ఫాగ్గింగ్ మిషన్ ప్రారంభించారు. ప్రజలకు పంచాయతీ సేవలు అందించడంలో ముందు ఉంటామని ప్రజా శ్రేయస్సే గ్రామ పంచాయతీ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంజి సుబ్బారావు, కల్లగుంట నరసింహం,కార్యదర్శి రామకోటయ్య అలియాస్ సాయి రామ కిరణ్, బిల్ కలెక్టర్ రామయ్య, అవ్వారు నరసింహ, ప్రణయ్ కుమార్ అశోక్,సతీష్ పాల్గొన్నారు.

## కుందూరు వారి వివాహ వేడుకలో మోపాడు టీడీపీ కుటుంబ సభ్యులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 23)

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామ వాస్తవ్యులు సంధి రెడ్డి శంకర్, పద్మ దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి శ్రావణి, సిరిసిల్ల వాస్తవ్యులు కుందూరు సుబ్బారావు రమణమ్మ దంపతుల కుమారుడు నాగేంద్రబాబుల వివాహ వేడుకలు శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో మోపాడు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు దారపనేని సుబ్బారావు, గుర్రం వెంకటేశ్వర్లు, మేడసాని వెంకటేశ్వర్లు, పచ్చావా బాబు, కోటపాటి నరసింహారావు, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి సుధాకర్, ఉప్పు గళ్ళ లెనిన్, తెలజాల ప్రసాదు, బింగి నారాయణ, రాయవరపు మాల్యాద్రి చౌదరి దంపతులు, వేమూరి ప్రభాకర్, సంధి రెడ్డి వారి బంధుమిత్రులు, కుందూరు వారి బంధుమిత్రులు, రాయవరపు వారి బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## గ్రామ సభ ద్వారా గ్రామాల అభివృద్ధి ఉపాధికి ఊపిరి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 23)
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో గ్రామాలు అభివృద్ధి చెందేలా సద్వినియోగం చేసుకోవాలని పెద్దారవీడు మండల ఎంపీడీవో రాజకుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గ్రామ సభలు నిర్వహించారు. బద్వీడు చేర్లోపల్లి గ్రామంలో సర్పంచి ఆకుమల శ్రీనివాసరెడ్డి అధ్యక్షులతో ఎంపీడీవో పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించారు. మండలలో ని సచివాలయ పరిధిలోని ఉపాధి హామీ పనుల ప్రణాళిక, నూతనంగా చేపట్టబోయే పనుల ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రజాభివృద్ధి అధికారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పలు రకాల పనులు చేపట్టవచ్చున్నారు. ప్రధానంగా పంట చేలలో నీటి కుంటలు, కందకాల తవ్వకం, పూడికతీత, పశువుల పాకలు, పంట కాలువ నిర్మాణం, పశు గ్రాసం పెంపకం, పండ్ల తోటలు, గట్లపై టేకు చెట్లు పెంపకం,వర్షం నీటి మళ్లింపు కాల్వలు, బంజరు భూములను సాగుకు యోగ్యంగా మార్చడం, రహదారులు,మట్టిరోడ్లు, శ్మశాన వాటికల అభివృద్ధి చేపట్టవచ్చున్నారు. నర్సరీల నిర్వహణ, హరితహారం మొక్కల సంరక్షణ, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాల నిర్వహణ, మొక్క చెరువుల నిర్మాణం, పూడికతీత పనులను గ్రామ సభలో ఆమోదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజారావు, పంచాయతీ కార్యదర్శి బాలకోటయ్య,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హోరా హోరీగా సాగిన గ్రామ సభలు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు23):
కంభం గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన గ్రామసభ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని పంచాయతీలలో శుక్రవారం గ్రామ సభల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలవలు అలాగే పలు అంశాల మీద చర్చలను కొనసాగించారు. చర్చలు జరిగే సమయంలో టిడిపి నాయకులు అడిగిన ప్రశ్నలకు జవాబు ఇవ్వలేని కొందరు అధికారులు, కంభం మండల ఎంపీడీవో మస్తాన్ వలి మాట్లాడుతూ గ్రామ సభలు నిర్మించే ముఖ్య ఉద్దేశం గిద్దలూరు నియోజకవర్గానికి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. అవి డ్రైనేజ్ కాలువలకు సీసీ రోడ్లకు అని అందులో భాగంగా కంభం గ్రామపంచాయతీకి 80 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, గ్రామంలో ఏ వీధుల్లో మనకు సమస్యలు ఉన్నాయో అక్కడ ఉపయోగించవచ్చని మస్తాన్ వలి తెలిపారు.

## 30న శ్రీగిరిలో సామూహిక సువాసినీ పూజ

(షణ్ముఖ వెలుగు,ఉలవపాడు, ఆగస్టు23):
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 30వ తేదీ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు సామూహిక సువాసినీ పూజ ( వరలక్ష్మి వ్రతం) నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు. సామూహిక సువాసినీ పూజలో పాల్గొన దలచిన మహిళలు 50 రూపాయలను శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో ఆర్జిత రుసుముగా చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. సామూహిక సువాసినీ పూజలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ మాత అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.

## పంచాయతిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

ఏఐవైఎఫ్ నాయకులు



(షణ్ముఖవెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 23)
వరదయ్యపాలెం వరదయ్యపాలెం మండలం పాండూరు పంచాయతీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐవైఎఫ్ నాయకులు మురళి, నాగార్జున గ్రామసభ కార్యక్రమానికి విచ్చేసిన ఇంచార్జ్ యమునాకు వినతి పత్రం ద్వారా సమస్యలను తెలియజేశారు. ముట్టంగి ఎస్టి కాలనీకి త్రాగునీరు రోడ్లు నిర్మించాలని, శ్రీ వెంకటేశ్వర ఎస్టి కాలనీకి స్మశానం,రోడ్ సౌకర్యం కల్పించాలని, వెంగారెడ్డికండ్రిగ త్రాగునీరు బావిలో పూడిక పూర్తిగాతీసి శుద్ధి చేసి త్రాగునీరు అందించాలి, పంచాయతి పరిదిలో ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించి డిచ్ కాలువ ఏర్పాటు చేయాలని, పంచాయితీ పరిధిలోఉన్న కరెంటు సమస్యలు వెంటనే పరిష్కరించాలని,మరియు నాసిరకమైన స్తంభాలను తొలగించి కొత్త రకం స్తంభాలను ఏర్పాటు చేసి కరెంటు సమస్యలు లేకుండా చూడాలన్నారు.

# స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 23)
రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ గ్రామ పంచాయతీ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలం ఆత్మకూరు, కందుకూరు మండలం, కొండ ముదుసుపాలెం గ్రామాల్లో శుక్రవారం జరిగిన గ్రామసభల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్జీల రూపంలో ప్రజలు తెలియజేసిన సమస్యల గురించి అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూసిందని, సుమారు 1000 కోట్ల రూపాయల పంచాయతీ నిధులను దారి మళ్లించిందని విమర్శించారు. కనీసం గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వీధిలైట్లు రిపేర్లు చేయటానికి కూడా నిధులు లేకుండా చేసి, గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పంచాయతీలకు ప్రాణం పోసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని, ఇటీవల దాదాపు 1450 కోట్ల ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు విడుదల చేశారని గుర్తు చేశారు. సంపద సృష్టించి అభివృద్ధి చేయటం నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని అన్నారు. పంచాయతీల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్ల నిధులతో 87 రకాల పనులకు ఆమోదం తెలిపిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. సెప్టెంబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి మధ్య ఏడు నెలల్లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా ఉపాధి హామీ పథకం ద్వారా 9 కోట్ల పని దినాలు కల్పించి, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చామని, దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించడంతోపాటు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా చర్చించారు. సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామ సభలకు ముందు మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉలవపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, తహసీల్దార్ లావణ్య, డిఎల్పిఓ కృష్ణమోహన్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాళం గోవిందమ్మ, మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, స్థానిక నాయకులు అమరనేని రాములు, బెల్లం కృష్ణమోహన్, మద్దసాని మహేంద్ర పాల్గొన్నారు. కొండముదుసుపాలెం కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఏడిఏ అనసూయ, డి ఎల్ పి ఓ కృష్ణమోహన్, సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, ఎంపీపీ ఇంటూరి సుశీల, ఏపీడి బాబురావు, మండల టిడిపి అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువతరం శాస్త్ర సాంకేతికతను, విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### గూడూరు ఎమ్మెల్యే డాక్టర డా పాశం సునీల్ కుమార్ ఆకాంక్ష

### జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా అంతరిక్ష విశేషాల ఎగ్జిబిషన్ ప్రారంభం

### గూడులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో మూడు రోజుల పాటు జరగనున్న ప్రత్యేక ఎగ్జిబిషన్





(షణ్ముఖ వెలుగు, గూడూరు ఇన్‌ఛార్జి, ఆగస్టు 23)
యువతరం శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత స్థితికి ఎదగాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆకాంక్షించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతరిక్ష విశేషాల ఫోటో ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా అంతరిక్ష దినోత్సవం జరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ లోని గూడూరును భారత ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణ కోసం ఎంపిక చేయటం ఆనందదాయకమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో యువతరం చైతన్యవంతం కావాలని, సమాజంలో ఇప్పటికీ అక్కడక్కడ కనిపిస్తున్న మూఢ నమ్మకాలు, సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పని చేయాలని సూచించారు.





కార్యక్రమానికి విచ్చేసిన షార్ పూర్వ శాస్త్రవేత్త విశ్వనాథ శర్మ మాట్లాడుతూ ఒకప్పుడు విదేశాల సహకారంతో అంతరిక్ష ప్రయోగాలు చేసే స్థాయి నుంచి, ఇప్పుడు విదేశాలకు సహకారం అందించే స్థాయికి అంతరిక్ష రంగంలో భారత్ ఎదిగిందని, ఈ నేపథ్యంలో అంతరిక్ష రంగంలో విస్తృత అవకాశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి మాట్లాడూ, చంద్రయాన్ -3 ప్రయోగం విజయవంతమైన ఆగస్టు 23ను భారత ప్రభుత్వం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమని, మొదటి కార్యక్రమాన్ని చారిత్రక విశేషం ఉన్న గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో నిర్వహించటం ఆనందదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యార్థులకు అంతరిక్ష విశేషాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతి ప్రదానం చేశారు. ప్రభుత్వం తరుపున విశ్వనాథ శర్మని సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మాధవి, డి.ఆర్.డబ్ల్యూ కళాశాల కార్యదర్శి మెహర్ మణి, కోశాధికారి విద్యాసాగర్ సహా గూడూరుకు చెందిన పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగులు కొవ్వొత్తుల నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)
ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా, ప్రకాశం జిల్లా అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఆగస్టు 9వ తేదీన కోల్‌కత్తాలోని ఆర్.జి. వార్ హాస్పటల్లో డ్యూటీలో ఉన్న డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను ఖండిస్తూ ఒంగోలు రిమ్స్ హాస్పటల్ నుంచి బ్యాంకు ఉద్యోగులు కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం చర్చి సెంటర్ వరకు కొనసాగించారు. మా నిరసనను తెలియజేస్తూ డాక్టర్లకు సంఘీభావం తెలిపారు. 12 ఏళ్ల క్రితం ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసు ఈ మధ్యన మణిపూర్ లో మహిళలపై జరిగిన అత్యాచార ఘటనలు మరిచిపోక ముందే మరలా ఇప్పుడు కోల్‌కత్తాలో ఆర్ . జి.కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో డాక్టర్ పై అత్యంత పాశవికంగా భయంకరమైన అత్యాచారం జరగటం ప్రతి సగటు భారతీయుడ్ని కలిసి వేసే సంఘటనగా భావించవచ్చని తరచూ ఇటువంటి సంఘటనలు మన భారతదేశంలో జరగటం చాలా దురదృష్టకరమని, 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మహిళల యొక్క భద్రతను ప్రశ్నిస్తూనే ఉంది అత్యంత కిరాతకంగా జరిగిన ఈ సంఘటనను సుప్రీంకోర్టు ద్వారా సుమోటోగా స్వీకరించడం మనము ఆహ్వానించదగ్గ విషయం సిబిఐ కూడా దీని వెనక ఉన్న నిందితులను దుర్మార్గులను త్వరితగతిన పట్టుకొని కఠినంగా శిక్షించాలని అవసరమైతే త్వరితగతిన ఉరి తీసే చట్టాలు తెచ్చి వారిని ఉరితీసి ఆ వైద్యురాలికి సరియైన న్యాయం చేసి ఆమె ఆత్మశాంతికి చేకూర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతినిత్యం రోగులను వైద్య సేవలందిస్తూ కాపాడు డాక్టర్లకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించి అవసరమైతే కొత్త చట్టాలను తెచ్చి వారి భద్రతకు సరైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాంకు ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ కే .రాజీవ్ రితిన్ దేవ్, సెక్రెటరీ ఎం. నరేంద్ర, జాయింట్ సెక్రెటరీ హుస్సేన్ సాహెబ్, బ్రహ్మయ్య, పీడీసీసీ బ్యాంకు వేణు, జీవీ సుబ్బారెడ్డి, ఏడుకొండలు, ఉమా, కృష్ణారెడ్డి, షేక్ జమీర్ భాష, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.




## ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ మల్లికార్జున



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 23)
తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మల్లికార్జునను మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ఇన్విటేషన్ , వాల్ పోస్టర్‌ను ఎస్సై చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,కాపు బలిజ సంఘం అధ్యక్షులు, పసుపులేటి విజయ్ కుమార్,జనసేన నాయకులు శ్రీధర్‌రెడ్డి, శేఖర్, సాగర్, చెంచురత్నం, శ్రీను, పెద్దలు, జానకి రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె అంకమ్మ




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 23)
మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్ ఎస్సైగా కె.అంకమ్మ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎస్సైల బదిలీలలో భాగంగా శుక్రవారం ఉలవపాడు పోలీస్ స్టేషన్‌లో ఛార్జ్ తీసుకున్నారు. ఉలవపాడు పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్ఐ బాజీ రాంరెడ్డి నెల్లూరు విఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తానని ప్రజల శాంతి భద్రతల పరివేక్షించి అసాంఘిక కార్యకలాపాలు, జూదం, అక్రమ మద్యం, మొదలైన వాటిపై దృష్టి సారిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు ఎస్సై కె.అంకమ్మకి అభినందనలు తెలిపారు.

## గ్రామాలు అభివృద్ధి చెందుటకే గ్రామ సభలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 23)
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తో గ్రామాలు అభివృద్ధి చెందేలా సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం పామూరు మండలంలోని ఇన్నిమెర్ల సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి పాత ఇనిమేర్లలో సాగర్ నీరు సరఫరా అవటం లేదని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు టిడిపి నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు గ్రామంలో ఎక్కడ నీటి కొరత లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ పనులు ప్రణాళిక నూతనంగా చేపట్టబోయే పనులు ప్రణాళిక పై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పడకేసింది

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్







(షణ్ముఖ వెలుగు, సంతమాగులూరు, ఆగస్టు 23)

జగన్ మోహన్ రెడ్డి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ పడకేసిందని విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. ఐదేళ్ల పాటు గ్రామాలు కనీసం వీధి లైట్లు కూడా లేకుండా చీకట్లో మగ్గాయని అన్నారు. గ్రామాల్లో అత్యవసర పరిస్థితి ఎదురైతే కనీసం బ్లీచింగ్ కూడా చల్లిన పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. 2014-19 కాలంలో చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీధి దీపాలని నాటి ప్రభుత్వం అమర్చితే కనీసం వాటిని నిర్వహణను పట్టించుకున్న పాపన జగన్ రెడ్డి ప్రభుత్వం పోలేదని పేర్కొన్నారు. శుక్రవారం సంతమాగులూరు మండలం, మక్కినవారిపాళెంలో నిర్వహించిన గ్రామ సభకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటైన కూటమి ప్రభుత్వంతో గ్రామీణాభివృద్ధి నేడు కొత్తగా చిగురులు తొడుగుతున్నాయని తెలిపారు. తమ ప్రభుత్వం గ్రామీణ స్వరాజ్యానికి పెద్ద పీట వేస్తోందని, పూర్వ వైభవం కోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొత్త ఊపిర్లు ఊదుతున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో చీకట్లో మగ్గిన గ్రామాలు రానున్న రోజుల్లో వెలుగులతో నిండబోతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో పంచాయతీలకు చెందాల్సిన రూ.13వేల కోట్లు తన సొంత ఖాతాకు మళ్లించుకుని గ్రామీణాభివృద్ధికి ద్రోహం చేశాడని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లను నిర్మించారని తెలిపారు. అయితే జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లతో ప్రజలకు నరకయాతన చూపించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే గ్రామీణాభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ.990కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకం కింద రాష్ట్ర వాటాగా రూ.500కోట్లు మొత్తం రూ.1,490కోట్లను గ్రామ పంచాయితీల ఖాతాలకు జమ చేశారన్నారు. రానున్న కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 17,500కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు. గ్రామాల్లో మురుగు నీటి సమస్య పరిష్కారం కోసం ఏకంగా 10వేల కిలోమీటర్ల డ్రైనేజీల నిర్మాణానికి చంద్రబాబు మార్గాన్ని సుగమం చేశారని వివరించారు. 2014-19 మధ్య కాలంలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలు నిర్మిస్తే.. జగన్మోహన్ రెడ్డి వాటిని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మార్చారని పేర్కొన్నారు. ఇలాంటి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను ప్రభుత్వం మరోసారి అక్టోబర్ నెల నుంచి అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, మరుగుదొడ్లు, వంట గ్యాస్, విద్యుత్ వంటి సౌకర్యాలు అవసరమైన మేరకు అందించేందుకు అధికారులు తగిన ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల మధ్య నుండి ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్లను కూడా త్వరితగతిన నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి రవి కుమార్ తెలిపారు. "జగన్మోహన్ రెడ్డి పాలనలో గ్రామాల్లో చెత్త ఎత్తే పరిస్థితి లేక పంచాయతీ సర్పంచులే ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే పరిస్థితులు వచ్చాయి. గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చానని బీరాలు పలికే జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీల ఖాతాల నుంచి దోచుకున్న నిధులపై గ్రామీణ ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉంది. జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీలపై చూపిన వివక్షను తట్టుకోలేక వైసీపీ నుండి గెలిచిన సర్పంచులే ఆ పదవులకు దూరంగా ఉన్నారు. పంచాయతీల్లో రోడ్లు ఊడ్చేందుకు చీపుర్లు కూడా లేక సర్పంచులు అప్పులు చేసి పంచాయతీలను నిర్వహించే స్థితికి జగన్మోహన్ రెడ్డి తెచ్చాడు. అనేక మంది సర్పంచులు అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ల కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపుగా వడివడిగా అడుగులు వేయడం గ్రామ సభల ద్వారా ప్రారంభం కానుంది. గ్రామాల్లోని ప్రతి పౌరుడు విధిగా గ్రామ సభలకు హాజరై వారికి అవసరమైన వాటిని చర్చించి వారికి కావాల్సి పనులను చేయించుకోవాలి" అని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

## ఓబులక్క పల్లె గ్రామపంచాయతీకి రూ.9,45,000లు నిధులు కేటాయింపు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 23)

ఓబులక్కపల్లెలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు గ్రామ సర్పంచ్ ఆవుల వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ గ్రామ పంచాయతీలో ప్రజలందరూ భాగస్వాములై అభివృద్ధికి పాటుపడాలన్నారు. పంచాయతీ సెక్రటరీ పద్మ మాట్లాడుతూ ఓబులక్క పల్లె గ్రామపంచాయతీకి 9 లక్షలా 45,000 రూపాయలు నిధులు కేటాయించినట్లు, ఈ నిధుల ద్వారా గ్రామ సభలో తీర్మానాలు చేసి అభివృద్ధి పనులు చేపట్టవచ్చునన్నారు. గ్రామసభ కార్యక్రమానికి హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, హాజరై ప్రసంగిస్తూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఒకేరోజు 13,326 గ్రామపంచాయతీలో చారిత్రాత్మక గ్రామసభల మహా ఉద్యమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. స్థానిక సంస్థలకు జవసత్వాలు పెంచేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మన పంచాయతీ మనసాధికారత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, అంటే అర్థం. "మన గ్రామాన్ని మనమే పరిపాలించుకోవడం" అన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, ప్రస్తుతం ప్రభుత్వం తెచ్చిన విధానాల ప్రకారం ఎంజీఎన్ఆర్జీఎస్, జలజీవన్ లాంటి బృహత్తర పథకాలు గ్రామ పంచాయతీలకు అక్షయపాత్ర లాగా ఉపయోగపడతాయన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని, ఈ ఈ పథకం ద్వారా 87 రకాల పనులకు 4,500 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం కేటాయించిందాన్నారు. 54 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతందని వివరించారు. పంచాయతీ ఏఈ మస్తాన్ మాట్లాడుతూ గ్రామంలో జరిగిన జరిగే పను లపై సామాజిక తనిఖీ ద్వారా పనులపై పారదర్శకత ఏర్పడుతుందన్నారు. మాజీ సర్పంచ్ అంకిశెట్టి రాములు, గ్రామపెద్దలు,ప్రజలు గ్రామ సభలో పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ నిరసన




(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 23)

వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ.. పామూరులో నిరసన తెలిపారు. ర్యాలీ ఇరువురు రోడ్‌లోని పెద్ద మసీద్ దగ్గర నుంచి ర్యాలీగా బయలుదేరి కందుకూరు రోడ్డు కూడలి వద్ద నిరసన ఉద్దేశించి ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్బాషా మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు నా స్థలాలు,భూములు,మసీదులు, పేద విద్యార్థుల చదువులు, పేద వారికి పెళ్లిళ్లు, షాదీఖానాల నిర్వహణ, ఖాజీలు,మతపరమైన పెద్దలకు అప్పటి రాజులు కేటాయించిన ఆస్తులను నేటికీ పేద ముస్లింలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అలాంటి ఆస్తులను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం చట్టా సవరణ చేసి ఇతరులకు బడా కార్పొరేట్లకు కట్టాబెట్టడానికి ప్రయత్నం చేస్తుందని దేశంలో ఉండే ముస్లిం మైనార్టీ ఐక్యమై ఈ యొక్క చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ముస్లిం మైనార్టీ ఓట్లు పొంది చట్టాన్ని వ్యతిరేకంగా మైనార్టీ ఆస్తులకు రక్షణ నిలవాలని లేనిపక్షంలో మైనార్టీ వ్యతిరేకం పార్టీలుగా చరిత్రలో నిలుస్తాయని అన్నారు పట్టణంలో పురవీధులలో పెద్ద ఎత్తున ముస్లిం మైనారిటీ ఆస్తులు కాపాడాలని ఈ చట్టాన్ని వ్యతిరేకి వ్యతిరేకించాలని కాపాడాలని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ర్యాలీకి సయ్యద్ గౌస్ బాషా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఖాజి ఖాదర్బాషా, వార్డ్ మెంబర్లు షేక్ ఇస్మాయిల్ ,షేక్ మస్తాన్, మస్తాన్ ఈనాడు హాజీ గౌస్ సలీం, రంతుల్లా, రియాజ్,షేక్ అల్లాబక్షీ, కే.మాల్యాద్రి, ముస్లిం మైనార్టీ తదితరులు పాల్గొన్నారు.

## పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు

### వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

ప్రధాన రోడ్లమీద వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించకపోతే కఠిన చర్యలు తప్పవని, వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్ హెచ్చరించారు. పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ, కమిషనర్ సూర్యతేజల ఆదేశాల మేరకు సంచార పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వెటర్నరీ వైద్యుని నేతృత్వంలో రెండు బృందాలు స్థానిక మద్రాస్ బస్టాండ్, కోటమిట్ట, నారాయణ మెడికల్ కళాశాల ప్రాంతాల్లో రోడ్లపై సంచరిస్తున్న 14 పశువులను కల్లూరుపల్లి గోశాలకు శుక్రవారం తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పశువులను యజమానులు వాళ్ల ప్రాంగణాలలోనే ఉంచుకోవాలని, రోడ్లపై వదిలితే తప్పనిసరిగా వాటిని గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ ను నగర వ్యాప్తంగా ప్రతిరోజూ నిర్వహించి సంచార పశువులను తరలిస్తామని డాక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం, డిప్యూటీ సీఎం నిర్ణయం హర్షనీయం





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌చార్జి, ఆగస్టు 23)

రాష్ట్ర చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని పంచాయతీలలో ఒకేసారి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం నిధుల వినియోగంపై ప్రజల సమక్షంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే సమక్షంలో ఆ ఊరికి ఆ గ్రామానికి ఏ మౌలిక వసతులు కావాలో వారే నిర్ణయించుకుని పద్ధతి అందుకు తగ్గ నిధులను విడుదల చేయాలని సంకల్పం చేసి, గ్రామస్థాయిలో స్థానిక సంస్థలను గ్రామాలను అభివృద్ధి చేయాలన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయము, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిర్ణయము హర్షనీయం. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం, మండల పరిషత్ ఉద్యోగుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కుందూరు వెంకటరమణారెడ్డి అధ్యక్షులు మార్కాపురం , తాలూకా యూనిట్ మినిస్ట్రీ రియల్ సంఘం, వడ్లమాని శ్రీనివాస్ పంచాయతి రాజ్ నాయకులు, ఎన్జీవో కార్యదర్శి మార్కాపురం తాలూకా యూనిట్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్లతో మంత్రి పొంగూరు నారాయణ సమావేశం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

వర్షాకాలంలో రోడ్లపై ఎక్కడా నీరు నిల్వలేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ ల కమిషనర్లు కు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు..డ్రైన్ లలో పూడిక లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు..విజయవాడ తో సహా పలు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్ లతో సీడీఎంఎ కార్యాలయం లో మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష చేశారు..వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఆయా కార్పొరేషన్ల లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులుపై కమిషనర్లు కు దిశానిర్దేశం చేశారు మంత్రి...నిన్న విజయవాడలో కురిసిన వర్షానికి రోడ్లపై భారీగా నీరు నిలవడానికి గల కారణాలపై కమిషనర్ ధ్యాన చంద్రను అడిగి తెలుసుకున్నారు..విజయవాడ తో పాటు ఇతర కార్పొరేషన్లలో రోడ్లపై నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు...అన్ని మున్సిపాలిటీల్లో రోడ్లు,తాగునీరు,మురుగు కాలువలు, పార్కులు,వీధి దీపాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు...అనుమతి లేని లేఅవుట్ ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని చెప్పారు..పెనాల్టీ తక్కువగా ఉందని ఉద్దేశంతో లేఔట్ లకు ముందుగా అనుమతి తీసుకోవడం లేదని...అవసరం అయితే అనుమతి లేకుండా వేసే లే అవుట్ లకు భారీగా పెనాల్టీ విధించే ఆలోచన చేస్తామన్నారు..లేఅవుట్ ల అనుమతుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని కమిషనర్ల ను ఆదేశించారు..పట్టణాల్లో కొళాయి కనెక్షన్ ల సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో రోడ్లపై పశువులు,పందులు కనపడకూడదని....దానికి తగినట్లుగా చర్యలు చేపట్టాలన్నారు..వచ్చే 15 రోజుల్లోగా అన్ని మున్సిపాలిటీలు,కార్పొరేషన్ లలో రోడ్లపై పశువుల సంచారం లేకుండా చేయాలని ఆదేశించారు.సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు..ఇక వీధి కుక్కల కు త్వరితగతిన స్టేరిలైజేషన్ ఆపరేషన్ లు చేయించడంతో పాటు పెంపుడు కుక్కలు వీధుల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు మంత్రి నారాయణ. సెంట్రల్ డివైడర్ లలో ఎలాంటి వాణిజ్య ప్రకటన ల బోర్డులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.చెత్త శుద్ధి నిర్వహణ,పార్కుల నిర్వహణపైనా అధికారులకు మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు.పేదల గృహాల కోసం నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ హరి నారాయణన్,టిడ్కో ఎండీ సాయి కాంత్ వర్మ,మెప్మా ఎండీ తేజ్ భరత్,టౌన్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ విద్యుల్లత, ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ గోపాల కృష్ణా రెడ్డితో పాటు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, కాకినాడ, నెల్లూరు, తిరుపతి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

### రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించండి

### వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 23)

ప్రకాశం జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం సింగరాయకొండలోని సింగరాయకొండ మండల పోలీస్ అధికారి మహేంద్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా పరిషత్ రహదారులపై మానవ తప్పిదాలతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన చోదకులు రోడ్డు పైకి వచ్చేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రాణం విలువపై అవగాహన పెంపొందించుకోవాలని సింగరాయకొండ ఎస్సై బి. మహేంద్ర హితవు చెప్పారు. శుక్రవారం సింగరాయకొండ లో పలు రోడ్డు కూడళ్ల వద్ద హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేసే ప్రజలకు సున్నితంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ ప్రజల భద్రత కోణం లో ఆలోచన చేసి రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా మానవ తప్పిదాలు కారణం అవుతున్నాయని భావించి వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని నిర్దేశించిందని ఆయన ప్రజలకు వివరించారు. నిత్యం ఎక్కడో ఒక చోట ప్రత్యేకించి ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, వాటిలో ఎక్కువ శాతం మానవ తప్పిదాలు కారణంగా కనిపిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జరగ రానిది జరిగితే ఆ ప్రభావం కుటుంబంపై ఉంటుందని ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు మీదకి ద్విచక్ర వాహనం ఎవరైనా వస్తే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే నిబంధనల ప్రకారం తొలుత ఫైన్ తర్వాత తిరిగి అదే తప్పు చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ప్రకాశం పంతులు చిత్ర పటానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ నివాళి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 23)





ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరిగా బిరుదు పొందిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఆవిర్భావానికి ప్రకాశం పంతులు చేసిన విశేష కృషిని కొనియాడారు. జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరు ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ జిల్లా అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి వి రంగారావు, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఆర్ ఐ ప్రదీప్, పూర్ణిమ, మెప్మా సిఎంఎం రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రధారి పెంచలయ్య అయితే సూత్రధారి కాకాణి.....



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

- సోమిరెడ్డిపై కందలపాడు వ్యక్తి వ్యాఖ్యలు అర్థరహితం
- దళిత సోదరులను రాజకీయ కుట్రలకు పావులుగా వాడుకోవడం కాకాణికి అలవాటే
- వెంకటాచలం టీడీపీ కార్యాలయంలో మీడియాతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, చాట్ల వెంకటసుబ్బయ్య

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు శాఖల వారీగా అధికారులతో సమీక్షలు నిర్వహించి వైసీపీ ప్రభుత్వ హయాంలో స్తంభించిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే పనిలో ఉన్నారు. ఇది ఓర్వలేని మాజీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి కొత్త ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచి సోమిరెడ్డిపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నాడు. ఆ కుట్రలో భాగంగానే కందలపాడుకు చెందిన పెంచలయ్యతో నోటికొచ్చినట్టు మాట్లాడించాడు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు రూ.3 లక్షలు డిమాండ్ చేశారని, పెంచలయ్యతో కాకాణి మాట్లాడించడం దుర్మార్గం. దిగజారుడు రాజకీయాలు చేయడం మా నాయకుడు సోమిరెడ్డికి ఎప్పుడూ చేతకాదు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇదే పెంచలయ్య భార్య విజయలక్ష్మికి మా నాయకులే ఫీల్డ్ అసిస్టెంటుగా అవకాశం కల్పించారు. సరిగా పనిచేయకపోవడం, అక్రమాలకు పాల్పడటంతో విచారణ జరిపిన అధికారులు పెంచలయ్య భార్య విజయలక్ష్మిని సస్పెండ్ చేశారు. ఇప్పుడు తనకే ఇవ్వాలంటూ పెంచలయ్య ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయనకు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరినప్పటికీ స్థానికుల అభ్యంతరాలు, గతంలో ఫీల్డ్ అసిస్టెంటుగా చేసిన తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని వారి విషయంలో మా నాయకుడు సోమిరెడ్డి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు పేదల భూములను ఆక్రమించడంతో పాటు ఆస్తులను పోగేసుకున్న పెంచలయ్య పూరిగుడిసె చూపుతూ నాటకాలాడుతున్నాడు. కాకాణి ట్రాప్‌లో పడి నోటికొచ్చినట్టు ఆరోపణలు చేయడం తగదని మా సోదరుడు పెంచలయ్యకు సూచిస్తున్నాంపెంచలయ్య చర్యలను బీజేపీ నాయకులు ఖండించడాన్ని స్వాగతిస్తున్నాం. మా నాయకుడు సోమిరెడ్డి 20 ఏళ్లు విజయానికి దూరంగా ఉన్నా, నిత్యం ప్రజల్లోనూ ఉంటూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాకాణి లాంటి దుర్మార్గుడిని మట్టికరిపించారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతిలో దారుణ ఓటమి చవిచూసిన కాకాణికి మైండ్ బ్లాక్ అయి కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపాడు. దళిత సోదరులను తన రాజకీయ కుట్రలకు పావుగా వాడుకోవడం కాకాణికి అలవాటేమా సోదరుడు ఉదయగిరి నారాయణ చావుకు కారణమైన ఎస్సై కరిముల్లాను మంత్రిగా కాకాణి కాపాడుకుంటూ వచ్చాడు. సోమిరెడ్డి ఢిల్లీ స్థాయిలో పోరాడి నారాయణ కుటుంబానికి చట్టప్రకారం దక్కాల్సిన ప్రయోజనాలన్నీ కల్పించారువావిలేటిపాడులో దళితుల భూములను ఆక్రమించడంతో పాటు సర్వేపల్లి నియోజకవర్గంలో జగనన్న కాలనీల పేరుతో దళితులను తీవ్రంగా వేధించిన చరిత్ర కాకాణిదిఅధికారులతో తప్పులు చేయించడం, వాటిని చూపి బ్లాక్ మెయిల్ చేసి మరిన్ని తప్పులు చేయించే సంస్కృతికి కాకాణి తెరలేపాడు. కాకాణి ప్రోద్బలంతో చేసిన తప్పులన్నీ ఇప్పుడు అధికారులకు శాపాలుగా మారాయి.ఒక్కో స్కామ్ పై ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తుంటే కాకాణి అక్రమాలకు సహకరించిన అధికారులందరూ వణికిపోతున్నారు. చేసిన ప్రతి తప్పుకు కాకాణి శిక్ష అనుభవించే రోజు దగ్గరలోనే ఉంది కల్లిబొల్లి కబుర్లు చెప్పడంలో కాకాణి దిట్ట. పాతకాలం సినిమా విలన్లు రాజనాల, రావుగోపాల్ రావు లాంటి పెద్దనటులు కూడా కాకాణి నటన ముందు దిగదుడుపే పొదలకూరు మండలంలో అక్రమ లేఅవుట్లను ప్రోత్సహించిన కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన వ్యక్తి కాకాణి ఆయన నాయకత్వంలో అడ్డదార్లు తొక్కిన పలువురు వ్యాపారులు ఈ రోజు తప్పు తెలుసుకుని చట్టబద్ధంగా వ్యాపారాలు చేసుకునే పరిస్థితికి సోమిరెడ్డి తీసుకొచ్చారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలతో ప్రభుత్వ ఖజానాకు ఆదాయం రావడంతో పాటు ప్లాట్ల కొనుగోలుదారులు కూడా ఆనందంగా ఉన్నారు పరిశ్రమలు, వ్యాపార సంస్థల ప్రతినిధులందరూ స్వేచ్ఛగా తమ కార్యకలాపాలను జరుపుకునే అవకాశం సోమిరెడ్డి ఆధ్వర్యంలో లభించింది.గతంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి మండలానికో వ్యక్తిని పెట్టుకుని వ్యవస్థలన్నింటిని భ్రష్టు పట్టించాడు. ఇప్పటికైనా చిల్లర మాటలు మాట్లాడించే దిగజారుడు పనులకు స్వస్తి పలకాలని కాకాణికి హితవు పలుకుతున్నాం. ఓటమిని అంగీకరించి భ్రమల్లో నుంచి బయటకు రావాలని సూచిస్తున్నామన్నారు. సమావేశంలో పాల్గొన్న సంది రమేష్, తాటిపర్తి సునీల్, తురకా రామ్మోహన్, ఆరుముళ్ల రమణయ్య, కందపాడు నాయకులు కప్పిర వెంకయ్య, తాటిపర్తి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## గోవుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటాం





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 23)

గిద్దలూరు పట్టణంలో కోతకు తరలిస్తుండగా పట్టుబడిన గోవులు, కోడె దూడల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని పివి రమేష్ రెడ్డి , డాక్టర్ జె వి నారాయణ సంయుక్తంగా తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో గోవులకు 500కట్టల పశుగ్రాసం, నీరు తాగేందుకు తొట్లు, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాయపడిన పశువులకు పశుసంవర్థక శాఖ అధికారుల సహకారంతో చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. గోవుల సంరక్షణకు ప్రత్యేకంగా పశుపోషకులను నియుక్తి చేసినట్లు తెలిపారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గోసంరక్షణ కొరకు పశుగ్రాసం, ఆర్థిక సహకారం అందజేయాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల సమన్వయ కమిటీ, ఆర్ ఎస్ ఎస్, సమరసతా సేవా ఫౌండేషన్, బిజెపి హిందూ సంఘాల నాయకులు సంయుక్తంగా గోవుల సంరక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామసభలు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 23)

ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో “గ్రామసభ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలను నిర్వహించిందన్నారు, కానీ మహాకూటమి ప్రభుత్వం ప్రజలను భాగస్వాములుగా చేసుకుంటూ గ్రామసభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యరజర్ల గ్రామ సమగ్రాభివృద్ధికి ఈ ఏడాది తొలివిడతగా రూ.1.20కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటితో సిమెంట్ రహదారులు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మిగతా నిధులు రాబోయే కాలంలో విడుదల చేస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన దాదాపు 13 వేల కోట్ల రూపాయలు నిధులు గత ప్రభుత్వం వేరే అవసరాలకు మళ్ళించడం వల్ల గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లించే పరిస్థితి లేదన్నారు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహాకూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.990 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. దీనివల్ల గ్రామాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ , బీజేపీ నాయకులు యోగయ్య యాదవ్, స్థానిక నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో అభివృద్ధి జాతర మొదలైంది పనుల్లో పారదర్శకత కోసమే గ్రామసభలు










(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

అవినీతి, అక్రమాలను ఉపేక్షించబోమని స్పష్టం చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మనుబోలు మండలం పిడూరు, వెంకటాచలం మండలం కురిచెర్లపాడు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలను వెల్లడించమంటే నీళ్లు నమిలిన ఉద్యోగులు, సిబ్బంది పనులు చేయకుండానే నిధులు స్వాహా చేయడం దురదృష్టకరమని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.ఇక మీదట ఉపేక్షించబోమని, చేసే ప్రతి పని ప్రజలకు తెలియాల్సిందేనని సోమిరెడ్డి తేల్చి చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనుల కోసం ప్రభుత్వం సుమారు రూ.4500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లదించారు. పంచాయతీలకు 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.990 కోట్లు, ఇంటింటికీ కుళాయి పథకానికి జలజీవన్ మిషన్ కింద రూ.500 కోట్లు విడుదల చేయబోతున్నారని జనరంజక పాలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టడం శుభపరిణామం అని తెలిపారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతో గ్రామాభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 23)

ఊటుకూరు, కోవూరు నియోజకవర్గంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్ గ్రామ సర్పంచ్ వెంకట శేషమ్మ, బిజెపి మండల ప్రెసిడెంట్ నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి కందికట్టు రాజేశ్వరమ్మతో కలిసి గ్రామసభలో పాల్గొన్నారు. మన పంచాయతీ మన సాధికారత అనే అంటూ ఒకేసారి పండుగ వాతావరణంలో 13326 గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి రూ.4500 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి , పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనలతో 9 కోట్ల పని దినాలతో, 87 రకాల పనులకు 54 లక్షల కుటుంబాలకు దీని ద్వారా లబ్ధి అంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుతో గ్రామ అభివృద్ధి సాధించగలం. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు వాటి అభివృద్ధి సాధించగలిగినప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. గడిచిన ఐదు సంవత్సరాలలో గ్రామ నిధులు దారులు మళ్లించి గ్రామాల అభివృద్ధికి అడ్డుగా నిలిచిన వైసీపీ విధానాన్ని గ్రామ సభలతో పలు సమస్యల పరిష్కారానికి ఒక మంచి చక్కటి వేదిక కాగలదనిపించిందన్నారు.

## ద్వారశీల కొండారెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన దద్దాల



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 23)

పీసిపల్లి మండలం పిల్లవారిపల్లి వైసీపీ నాయకులు ద్వారాశీల కొండారెడ్డి గుండెపోటు కారణంగా రాత్రి మరణించారు. దద్దాల నారాయణ యాదవ్ ఈరోజు వారి పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి దేవుడు వారికి మనోధైర్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఓకే రెడ్డి, మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి,ఎంపీటీసీలు భూమిరెడ్డి కొండారెడ్డి, కొండయ్య,మూలే రాజశేఖర్ రెడ్డి,ఏరువ నరసింహ,శీలం సుదర్శన్, మేకల మాల్యాద్రి,గ్రామ సర్పంచ్ బాలిరెడ్డి,మాజీ సర్పంచ్ దుంప మాలకొండయ్య, గోబ్బిళ్ల శ్రీను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి

వైపాలెం టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 23)

గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని వై.పాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పనుల కల్పన ఆవశ్యకత గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఉపాధి హామీ పనులలో ప్రతి ఒక్కరికి పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పనపై తన సాయశక్తుల పనిచేసే నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శిక్షణా వైద్యురాలి హంతకులను కఠినంగా శిక్షించాలి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 23)

శిక్షణ వైద్యురాలు హంతకులను కఠినంగా శిక్షించాలని గిద్దలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేషశయనారెడ్డి కోరారు. శుక్రవారం గిద్దలూరులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేషశయన రెడ్డి ఆధ్వర్యంలో కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య సంఘటనకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కలకత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని, డాక్టర్ల వృత్తి ఎంతో విలువైనదని, కరోనా సమయంలో డాక్టర్లు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణాలను కాపాడారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. అత్యాచారం హత్య చేసిన కేసుపై త్వరగా దర్యాప్తు జరిపించి వీటిలో ప్రేమేయం ఉన్న ప్రతి ఒక్కరికి కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ కల్పించి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని వైద్యులకు, తగిన రక్షణ కల్పించాలని, ఈ విషయంపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు లాయర్లు, డాక్టర్లు పాల్గొన్నారు.